ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 09, మే 2024 8 పేజీలు



# వ్యవసాయ సీజన్‌కు సన్నద్ధమవ్వాలి

కలెక్టర్ ప్రియాంక అలా
విత్తనాలు- ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు



4వ పేజీలో...

# మిగిలింది.. మూడు రోజులే

- మిన్నంటిన అభ్యర్థుల ప్రచారాలు
- ఇంటింటి ప్రచారంపై ఫోకస్
- పోలింగ్ శాతం పెంపునకు అధికారుల చర్యలు
- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలంటున్న అధికారులు
- నిరంతరం పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ఖమ్మం, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల ప్రచారం సమయం దగ్గర పడుతుంది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. మరో మూడు రోజులు మాత్రమే అభ్యర్థులు ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలను ఆహ్వానించి సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించారు. భారీగా జన సమీకరణ చేసి ప్రచారం చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రచార గడువు దగ్గర పడడంతో సభలు, సమావేశాలకు స్వస్తి పలికి ఇంటింటి ప్రచారంపై ఆయా పార్టీ అభ్యర్థులు దృష్టి సారిస్తున్నారు. శనివారం సాయంత్రం మైకులు మూగబోనున్నాయి. పాటలు, ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టి పోలింగ్ నిర్వహణపై దృష్టి పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో రానున్న మూడు రోజులు అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించనున్నారు. ఇప్పటికే బీఎల్‌ఓలు పోల్ చిట్టీలను పంపిణీ చేశారు. ఓటర్లు ఏ కేంద్రాల్లో ఓటు వేయాలో తెలుసుకున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుండే ఓటు వేశారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వారు పోలింగ్ కేంద్రాలకు వచ్చి వేయాల్సి ఉంటుంది. ఎండ తీవ్రత కారణంగా ఇక ఈ మూడు రోజులు ఇంటింటి ప్రచారమే చేయనున్నారు.

వివరాలు 2లో..





8వ పేజీలో...

# ఎమ్మెల్యే గారూ.. మాకిదేంఖర్మ


- అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ గతి ఇంతేనా
- పట్టణాన్ని తవ్విపారేశారు
- ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు
- ఏడాది దాటినా దిక్కూమొక్కూ లేదు
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే లోపం జరిగింది
- మీ పాలనలోనూ ఇదే దుస్థితా..
- ప్రభుత్వాన్ని కదిలించలేరా

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అశ్వారావుపేట పట్టణ ఘన చరిత్రను మళ్ళీ గుర్తు చేయక్కర్లేదు. పైగా ఇప్పుడు నియోజకవర్గ హెడ్‌క్వార్టర్ హోదా కూడాను. ఆంధ్రాకి ముఖద్వారమనే మరో మెరిట్. ఐనా ఈరోజున టౌన్‌లోకి వచ్చి చూస్తే ముక్కునవేలేసుకుంటారు. నగరవీధుల్లో రహదారుల్ని తవ్విపారేసి నెలలు గడుస్తున్నాయి. సుందరీకరణ పేరుతో ఉన్నదాన్ని నాశనం చేశారు. పోయిన బిఆర్ఎస్ హయాంలో ఈ విధ్వంసానికి పునాదులు పడ్డాయి. విధ్వంసం అనే పదాన్ని వాడటం ఇక్కడ సబబు కాదేమో. అప్పటి ఎంఎల్ఏ మెచ్చా. నాగేశ్వరరావు మంచే చేయాలని సంకల్పించారు.

# గాలి వాన బీభత్సం

**సత్తుపల్లి, మే 08, ప్రభాతవార్త:** గత వారం రోజుల నుండి తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం మూలంగా ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా ఎండతీవ్రతకు ఇబ్బందులకు గురైన ప్రజలకు సోమ, మంగళవారాలు కురిసిన అకాల వర్షాల ప్రభావంగా వాతావరణం చల్ల బడటంతో కొంత ఉపశమనం లభించింది. కాగా సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో సత్తుపల్లిలో అక్కడక్కడా కురిసిన అకాల వర్షం, గాలి దుమ్ము బీభత్సం మూలంగా మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మామిడి కేవలం 60 శాతమే కాపు ఉండటంతో ఈ అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావం మూలంగా వేంసూరు, పెనుబల్లి మండలాల్లో తోటలపై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి గాలి దుమ్ము ప్రభావం మూలంగా మామిడి కాయలు నేల రాలడంతో ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఉధ్యాన వన శాఖ అధికారుల లెక్కల ప్రకారం వేంసూరు, పెనుబల్లి మండలాల్లో వెయ్యి ఎకరాల మామిడి తోటల్లో చేతికి వచ్చినటువంటి మామిడి కాయలు గాలి దుమ్ము ప్రభావంగా నేల రాలాయాయని అధికారులు తెలియజేస్తున్నారు.

- దెబ్బతిన్న వెయ్యి ఎకరాల మామిడితోటలు
- విరిగిపడ్డ 54 విద్యుత్ స్తంభాలు
- మూడు గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం
- విద్యుత్‌ను పునరుద్ధరించిన యంత్రాంగం



4వ పేజీలో...

# ఖమ్మం ఎంపీకి భారీ మెజారిటీ తేవాలి

కిసాన్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల



2వ పేజీలో...

# మిగిలింది మూడు రోజులే

మొదటి పేజీ తరువాయి

ఎండలు మండుతున్నప్పటికీ ప్రచారం విషయంలో మాత్రం అభ్యర్థులు వెనకడుగు వేయలేదు. సభలు, సమావేశాలు నిర్వహించడంలో ఎవరికి వారే ముందు వరుసలో నిలిచారు. ఇప్పటికే ఆయా పార్టీల అగ్ర నేతలు ఉమ్మడి జిల్లాను చుట్టుముట్టి విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టారు. ప్రచారానికి మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఇక అభ్యర్థులే ప్రచారాన్ని వేగవంతం చేసి పోలింగ్‌కు సిద్ధమవుతున్నారు. ఇది ఇలా ఉండగా అధికారులు మాత్రం ఎన్నికల నిర్వహణలో లోపాలు చోటు చేసుకోకుండా పకడ్బందీ, పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ శాతం పెంపుకు సహకరించాలని కోరుతున్నారు. ఎండ తీవ్రతల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆయా నియోజకవర్గాలకు ఈవీఎంలను పంపారు. ముఖ్యంగా ఈసారి పోలింగ్ శాతం పెంపు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. 2019లో నమోదైన పోలింగ్ శాతం కంటే ఎక్కువగా పోలింగ్ శాతం తక్కువ అయిందో లెక్కలు చూసి అందుకు అనుగుణంగా పోలింగ్ శాతం పెంపుపై దృష్టి సారించారు. మారుమూల గ్రామాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కేంద్రాల వద్ద టెంట్లు, మంచినీరు, విద్యుత్తు, మెడికల్ కిట్లు, అందుబాటులో ఉంచేలా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇది ఇలా ఉండగా రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు రంగంలో నిలిచారు. మిగిలిన అభ్యర్థులు పలువురు చిన్న పార్టీలకు చెందినవారు కాగా, మరి కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు పోటీల్లో నిలవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల మెజార్టీపై ప్రభావం చూపుతుంది. ఓట్లు చీలుతుండడంతో గెలుపు ఓటమి విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయి. ఏదైనా ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య మాత్రమే ఉత్కంఠ పోరు జరుగుతుంది. కాగా పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్ది అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది మరింత నిఘా పెంచారు. జిల్లా పరిధిలో, అంతర్ జిల్లా సరిహద్దుల చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో ఈ 3,4 రోజులు తనిఖీలు మరింత ముమ్మరం చేయనున్నారు. అక్రమ రవాణాపై నిఘా ఉంచి కట్టడి చేసేందుకు, ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది చర్యలు చేపట్టారు.

# ఖమ్మం ఎంపీకి భారీ మెజారిటీ తేవాలి

- ఆగస్టు 14న 2లక్షల రుణమాఫీ
- పంటల భీమాకు ప్రీమియం మేమే చెల్లిస్తాం
- ఆగస్టు 15 నాటికి వైరా రిజర్వాయర్‌లోకి గోదావరినీళ్లు
- కిసాన్ సమ్మేళనంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి రాష్ట్రంలోనే భారీ మెజారిటీ తేవాలని కాంగ్రెస్ శ్రేణులకు రైతు నాయకులకు కార్యకర్తలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కాంగ్రెస్ అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి ఐదు లక్షల మెజారిటీ తెస్తామని ఖమ్మం జిల్లా దానికంటే ఎక్కువ మెజారిటీ సాధించి సత్తా చాటాలని ఆయన అన్నారు.

**- ఆగస్టు 14నే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తాం-**

ఆగస్టు 14వతేదిన రెండు లక్షల రుణమాఫీ రైతులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఇవ్వబోతున్నాం అన్నారు. రైతు రుణమాఫీపై హరీష్‌రావు వంటి నాయకులు కేసీఆర్‌తో సహా రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆగస్టు 14వ తేదినే 2లక్షల రుణమాఫీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు రెండు లక్షల రుణమాఫీకి ఖర్చయిందో ఆ విషయాలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ప్రభుత్వం పెట్టబోతోందని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న రేవంత్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు క్షేమం కోసం ఎన్ని విధాలుగా చేయ గలమో అన్ని విధాలుగా సంక్షేమం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ నిధుల కొరత ఉన్నప్ప టికీ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇస్తున్నా మని అవ్వ తాతలకు పెన్షన్లు ఇస్తున్నామని మొత్తం 66లక్షల మంది రైతులకు రైతుబంధు కూడా చెల్లించామని ఆయన పేర్కొన్నారు. రైతు బంధు ప్రస్తుతానికి పాత స్కీమే నడుస్తుందని కొత్తగా పూర్తిస్థాయి బడ్జెట్ ఏర్పాటు అయిన తర్వాత రైతుభరోసా 15000 స్కీము అమల్లోకి వస్తుందని తుమ్మల చెప్పారు. ఆ స్కీంలో ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు ఇవ్వాలనే అంశంపై రైతు ల సలహాలు తీసుకుంటామని అందరి సల హాలను పరిగణలోకి తీసుకొని ఆ స్కీమును నూ రుశాతం అమలు చేస్తామని ఆయన అన్నారు.

**- రైతులకు ధీమా కాబోతున్న పంటల భీమా-**

పంటల భీమా పాలసీలో సమూల మార్పులు చేసి రైతులకు ధీమాగా మారే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయశాఖ మంత్రి రైతులకు తెలిపారు. గతంలో రైతుల నుంచి పం టల బీమా ప్రీమియం డబ్బు రుణాలు మంజూ రైనప్పుడు కట్ చేసుకోవడం తప్ప ఏ ఒక్క రైతుకు పంట నష్టపరిహారం రాలేదని ఆయన గుర్తు చేశారు. అందుకు కారణం ఇన్సూరెన్స్ కంపెనీలు పెట్టిన నిబంధనలు అడ్డొచ్చాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు యూనిట్‌గా, మండలాలు యూనిట్‌గా తీసుకొని ఆయా కంపెనీలు నిబంధనలు రూపొందించడం వల్ల ఒక గ్రామంలో పంట నష్టం జరిగితే మండలం మొత్తం జరగలేదు కాబట్టి వారికి నష్టపరిహారం ఇచ్చేవారు కాదని ఆయన అన్నారు. అయితే రైతు 10ఎకరాలు నష్టపోయిన సరే ఆ పది ఎకరాలకు పంట నష్టం ఇవ్వాల్సిందేనని ఇన్సూరెన్స్ కంపెనీలను కోరామని అందుకు ఆ కంపెనీలు ఒప్పుకున్నాయని ఆయన అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం నష్టపోయిన రైతుఖచ్చి తంగా దానికి సంబంధించిన బీమా మొత్తాన్ని పొందుతాడని, ఇది గొప్ప విప్లవాత్మకమైన మార్పు అని తుమ్మల పేర్కొన్నారు.

**- భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది-**

ఇదిలా ఉంటే రైతులు రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకులు ఆ సొమ్ములో నుంచి పంటల బీమా ప్రీమియం కింద డబ్బులు కట్ చేసేవారని ఇకపై అలా జరగడానికి వీలు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రుణం తీసుకుంటే మొత్తం డబ్బులు రైతుకు ఇవ్వాలని పంటల బీమాకు సంబంధించిన ప్రీమియం రైతు చెల్లించకుండా ప్రభుత్వమే పూర్తిగా చెల్లిస్తుందని అందుకు కావాల్సిన కార్యచరణ సిద్ధమైందని తుమ్మల పేర్కొన్నారు.

**- ఆగస్టు 15 నాటికి వైరా నదిలోకి గోదావరి జలాలు-**

వచ్చే ఆగస్టు 15 నాటికి గోదావరి జలాలు సీతారామ లింక్ కెనాల్ ద్వారా వైరా నదిలోకి నీరు విడుదల చేస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమయ్యే 100కోట్ల రూపాయలను మంజూరీ చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. 7500కోట్ల రూపాయల ఖర్చు చేసిన ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా ఇప్పటి వరకు నీరు ఇవ్వలేదని తుమ్మల ఆరోపించారు. కానీ మరో వంద కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రత్యేకంగా వైరా రిజర్వాయర్ నింపే విధంగా ఒక లింక్ కెనాల్‌ను ఏర్పాటు చేసి దాదాపు మూడు లక్షల ఎకరాలకు రేపటి ఆగస్టు నుంచి నీరు అందించేందుకు రంగం పూర్తిగా సిద్ధమైం దని ఆయన తెలిపారు. తాను ఏ పార్టీలో ఉన్న ఖమ్మం జిల్లాలోని 10లక్షల ఎకరాలు గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయడమే తన జీవిత ఆశయమని తుమ్మల మరొకసారి పునరుద్ఘాటించారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు పామాయిల్ తోటల పెంపకంపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. 100 సంవత్సరాల దాకానైనా పామాయిల్ గిరాకీ తగ్గదని ఆయన అన్నారు. టన్ను పామ్ ఆయిల్ ఫ్రూట్ 15వేల రూపాయలు ఉందని ఈ ధరను స్థిరీకరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని తుమ్మల పేర్కొన్నారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు గుర్తింపు పొందిన కంపెనీలకు చెందిన విత్తనాలు కొనుగోలు చేయడంతో పాటు తప్పనిసరిగా రశీదు భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. విత్తనం కల్తీ అని తేలితే ఆ రైతుకు పూర్తి పంటకు నష్టపరిహారం ఆ కంపెనీ చెల్లించాలని ఇటీవల ఆయా కంపెనీలను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎరువులు విత్తనాలు కోసం ఏ ఒక్క రైతు కూడా చెప్పులు విడిచి క్యూలో నిలబడాల్సిన దుస్థితి రాకూడదని ఆయన సంబంధిత శాఖల అధికారులను ముందుగా హెచ్చరించినట్లు పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చివరకు రైతులు వేసుకునే పచ్చిరొట్ట విత్తనాల కంపెనీల వద్ద కూడా చేసిన అప్పు అలాగే ఉందని ఆయా అప్పులను తీర్చుకుంటూ ముందుకు అడుగులు వేస్తున్నా మని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమం లో అభ్యర్థి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రధాన శాఖలకు సంబంధించి ముగ్గురు మంత్రులు ఇదే జిల్లాలో ఉన్నందున జిల్లా సమగ్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో అవకాశాలు ఉన్నాయని తాను ముగ్గురు మంత్రులతో కలిసి అభివృద్ధిలో పాలు పంచుకుంటానని అన్నారు. తనకు ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దాని యేలు, మాజీ రైతు నాయకుడు నల్లమల వెంక టేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు సౌజన్య, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయ ల నాగేశ్వరరావు, ఓడిపోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జడ్జికి కమిషనర్ శుభాకాంక్షలు

**క్రైం ఖమ్మం, మే 8, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా నూతన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జిగా నియమితులైన జి.రాజగోపాల్‌ను బుధవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనరేట్ నుంచి బయలుదేరిన కమిషనర్ నేరుగా జిల్లా కోర్టుకు వెళ్లి జడ్జిని స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం చర్చించుకొని న్యాయ, పోలీసుల సహకారంతో ముందుకువెళ్లాలని ఆకాంక్షించుకున్నారు.

## సొసైటీ అధ్యక్షుడు సహా ఇరువురికి ఉపశమనం

**రఘునాథపాలెం, మే 8, ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలం మంచుకొండ సొసైటీ అధ్యక్షుడు మంద డపు సుధాకర్‌రావుతో సహా మరో ఇరువురు బెల్లంపల్లి హన్మంతరావు మందడపు మాధవరావుపై నమోదైన హత్యాయత్నం కేసు రుజువు కాకపోవడంతో నిర్దోషులుగా బయటపడ్డారు. 2021 ఆగస్టు 8వ తేదిన భూతగాదాలు నేపథ్యంలో సదరు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదైన విషయం తెలిసిందే. జిల్లాలో రాజకీయంగా అప్పట్లో సంచల నం సృష్టించిన హత్యాయత్నం కేసులో హైకోర్టు కొట్టివేసిన వివరాలు ఇలా ఉన్నాయి. అప్పట్లో నిందితులు తనను హత్య చేయడానికి ముగ్గురు రౌడీషీటర్లకు రూ.30వేల నగదు, 2వేట కోడవళ్లు సరఫరా చేశారని తూళ్లూరి శ్రీనివాసరావు చేసిన ఆరోపణలపై ఖానాపురం పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేసి ఖమ్మం అదనపు అసిస్టెంట్ సెషన్ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ నిందితులు క్వాష్ పిటిషన్‌సైతం దాఖలు చేయడం జరిగింది. కేసు పూర్వపరాలు వాస్తవాలను సాక్షాదారాలను పరిశీలించిన అనంతరం జస్టిస్ కె.సృజన నిందితులు ప్రత్యక్ష చర్యలకు పాల్పడుతున్నట్టు నేర అభియోగాలు లేవని నిర్ధారిస్తూ అట్టి కేసును కొట్టివేశారు. ఈ కేసులో నిందితుల తరుపున ఖమ్మం కోర్టులో కిలారు బాబ్జీ తన వాదనలు వినిపించారు. దీన్ని అనుసరిస్తూ హైకోర్టులో సి.భరత్‌రెడ్డి సైతం వాదనలు వినిపించడంతో ఎట్టకేలకు హత్యాయత్నం కేసుకు తెరపడింది.

## నేత్రదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** నేత్రదానం వలన కంటిచూపు కోల్పోయిన మరి కొందరు జీవితాల్లో వెలుగులు నింపవచ్చని కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాత్రి శ్రీనివాస నగర్‌లో పోలిశెట్టి స్వరాజ్యం అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాసంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యు లు వారి కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేత్రదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేత్రదానం ఇంచార్జ్ పైడిమర్రి సుధాకర్, జాయింట్ సెక్రటరీ యాద సుధాకర్, రవికుమార్, కుటుంబ సభ్యులు పోలిశెట్టి బ్రహ్మం, నవీన్, పురుషోత్తం పాల్గొన్నారు.

## వడదెబ్బపై కూలీలకు అవగాహన

**నడిగూడెం, మే08, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెంలో ఉపాధి కూలీలకు వడదెబ్బపై వైద్యాధికారులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనుల వద్దకు వెళ్ళి కూలీలకు వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలను వివరించారు. పల్లెదవాఖానా డా.హరినాథ్ మాట్లాడుతూ .. ఓఆర్ ఎస్ ద్రావణం ప్రాముఖ్యతను తెలిపారు. ఇంట్లో తయారు చేసుకునే ఓఆర్ఎస్ గురించి, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాతావరణంలో వచ్చే మార్పుతో ఉష్ణోగ్రతలు పెరగడంతో జ్వరాలు వస్తున్నాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్ళ వద్దని కాటన్ దుస్తులు ధరించాలని డా.హరినాథ్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఓటువేయమంటున్న గిరిజనులు...




రుద్రంపూర్, మే 8 - ప్రభాతవార్త:
తమను ఎవరు పట్టించుకోవడం లేదని, తమకు మౌలిక వసతులు కూడా కల్పించడం లేదని, అలాంటప్పుడు మేం ఎందుకు ఓటు వేయాలని గిరిజన యువకులు తామంతా ఓట్లను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. చుంచుపల్లి మండలంలోని గరిమెళ్లపాడు గ్రామానికి చెందిన గిరిజన యువత తమ సమస్యలు తీర్చకుంటే ఓటు వేయమంటూ నినదించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ మండలంలో ఏజెన్సీ వాసులైన తమకు అధికారులు ప్రతీసారి మోసం చేస్తున్నారని, రాజకీయ నాయకులు అన్యాయం చేస్తున్నారని నిరసన బాట పట్టారు.

## మాజీ సర్పంచ్ వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



కారేపలి, మే 8, ప్రభాతవార్త :
సింగరేణి మండలం గాదపాడు గ్రామపంచాయతీ మాజీ బి.ఆర్.యస్. పార్టీ సర్పంచ్ కేళోతు స్వప్న సూర్యకుమార్, ఉప సర్పంచ్ జబ్బ కోటమ్మ తో పాటు వార్డు మెంజర్లు బుధవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ కండవ కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మద్దెబోయిన సత్యనారాయణ, నన్నెబోయిన వెంకటేశ్వర్లు, మేకల చిన్న నారాయణ, నన్నెబోయిన మ్మయ్య, నన్నెబోయిన సురేష్, మేకల గోవిందు, మేకల రామారావు, మేకల వెంకన్న, మేకల సురేష్, కల ఉపేందర్, మేకల భిక్షం, భూక్యా బావుసింగ్, భూక్యా సోమ్లా, గంగుల నర్స య్య, లతోపాటు పలువురు కాంగ్రెస్ కండువా తప్పుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు డానియల్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ యస్. డి. స్సేన్, భూక్యా కళియా, దాసోజు రాజేంద్రప్రసాద్, యం.డి. అన్వర్ పాషా, న్. భూషయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు కేళోతు పంతులు తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు



కారేపల్లి, మే 8,, ప్రభాతవార్త :
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల కార్యదర్శి దూడ అర్జున్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. కాంపాటి రవి, గణితి ప్రసాదరావు, వీరభద్రం,పూణేం సంజు, ప్రవీణ్, ఉదయ్ సుధాకర్, మౌనిక, శ్రీజలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పరిపాలన నచ్చి తమ వంతు బాధ్యతతో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో 14 తులాల బంగారం చోరీ

పాల్వంచ క్రైం, మే 8 - ప్రభాతవార్త:
పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన ఉదయ్‌కుమార్, మమత కేటీపీఎస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఏడీగా పనిచేస్తున్నారు. వారు వేసవికాలం సెలవుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి కుటుంబం మొత్తం మైసూర్ వెళ్లారు. అదునుగా భావించిన దొంగలు తాళాలు వేసి ఉన్న ఇంట్లో మెయిన్ డోర్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. బుధవారం ఉదయం పనిమనిషి ఇంటి మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించి వెంటనే స్థానికులకు తెలియపర్చడంతో స్థానికులు ఇంటి యజమానికి తెలియపర్చారు. వారు అక్కడి నుంచి రిజర్వేషన్లు లేక మణుగూరులో ఉంటున్న ఉదయ్‌కుమార్ తండ్రికి సమాచారం ఇవ్వడంతో ఆయన సంఘటన స్థలానికి చేరుకొని 14 తులాల బంగారం చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే ఉదయ్‌కుమార్ తండ్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి క్లూస్ టీం రంగంలోకి దిగి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచలో ప్లాగ్ మార్చ్




పాల్వంచ క్రైం, మే 8 - ప్రభాతవార్త:
పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు సజావుగా సాగేందుకుగాను ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దని భరోసా ఇస్తూ శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును ప్రజలు వినియోగించుకోవాలని కోరుతూ పోలీసులు ప్లాగ్ మార్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందితో పాటుగా కేంద్ర భద్రతా దళాలు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలో ప్లాగ్ మార్చ్ చేశారు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఆ ఫ్లాగ్ మార్చ్ బస్టాండ్ సెంటర్, జాతీయ రహదారి మీదుగా అంబేద్కర్ సెంటర్, మున్సిపల్ కార్యాలయం నుంచి నేతాజీ మార్కెట్, రాజీవ్ మార్కెట్, కూరగాయల మార్కెట్, శాస్త్రీరోడ్, దమ్మపేట సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ సతీష్, సీఐ వినయ్‌కుమార్, ఎస్సై బాణాల రాము, ములకలపల్లి బూర్గంపాడు, రూరల్‌ఎస్సైలతో పాటు పోలీస్ సిబ్బంది, పోలీసు బలగాలు పాల్గొన్నారు.

## పంచాయతీలో లస్సీ పంపిణీ



రుద్రంపూర్, మే 8 - ప్రభాతవార్త:
మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో వేసవి ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు, స్థానిక ప్రజలకు బుధవారం లస్సీ పంపిణీ చేశారు. స్థానికురాలు శ్రీదేవి నాయక్ కాంగ్రెస్ నేత సునీల్ ఆదేశానుసారం తనవంతు సహాయంగా వేసవి ఎండల దృష్ట్యా తనవంతు సాయంగా ధన్బాద్‌పంచాయతీలోని పంచాయతీ కార్మికులకు వీటిని అందించారు. మద్యాహ్నం సమయంలో తనవంతు సాయంగా పానీయాలు, నిమ్మరసం, మజ్జిగ, చల్లటి కుండనీరు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందన్, కీర్తి రవిందర్, జేమ్స్ సునీల్, గోపి, రవి, శ్రీరాములు, కీర్తి కుమార్, బైపల్లి శంకర్, నాగలక్ష్మీ, సౌజన్య, నాగ పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరికలు



చంద్రుగొండ, మే 8 - ప్రభాతవార్త:
టీఆర్ఎస్‌పార్టీకీ చెందిన మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ శ్రీనివాసరావు బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు సమక్షంలో 50 మంది కార్యకర్తలతో బుధవారం కొత్తగూడెంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వినోదరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రరమంలో భూక్యా కుమార్ నాయక్, గుగులోత్ మోహన్ నాయక్, ఇస్లావత్ రవి పాల్గొన్నారు.

## ఏరియా వర్క్‌షాప్‌లో ముస్లీం సోదరుల ఈద్‌మిలాప్



రుద్రంపూర్, మే 8 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏరియావర్క్‌షాప్‌లో ముస్లీం సోదరులు, వర్క్‌షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్క్‌షాప్ హెచ్‌వోడీ శ్రీకాంత్ పర్యవేక్షణలో పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు ఎండీ బాసిత్, జంజం మసీద్ మౌలానా గౌసుద్దీన్‌లు పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరి కుల మతాలు వేరైనా పూజించేది, ప్రార్థించేది అందరూ దేవుని మాత్రమే అని, అది అల్లా అయినా, ఏసుక్రీస్తు యెహోవా అయిన దేవుడైన అందరికీ ఒక్కడే అని ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పారు. ఈ కార్యక్రరమంలో వర్క్‌షాప్ ఇంజనీర్ బి.శంకర్, ఉపేందర్‌బాబు, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, మధుకృష్ణ, రవి, రమేష్‌బాబు, నాగమోహన్, భానుచందర్, మనోజ్, యాకుబుద్దీన్, రాంచందర్, అశోక్, ఐమంత్స్, వెంకటస్వామి, గౌరి వరప్రసాద్, కర్ణాకర్, జయరాజు, రాజేందర్, గుగ్గిల శ్రీనివాస్, కిరణ్, దుర్గాప్రసాద్, మహేష్, నరేష్, నరసింహా, శ్రీమన్నారాయణ, గోపాల్, ఈశ్వరరావు, చందులాల్, బాబర్‌పాషాలు పాల్గొన్నారు.

## జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా దాసరి

కారేపల్లి, మే 8, ప్రభాతవార్త :
మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన దాసరి ఐలయ్య బుధవారం జిల్లా కిసాన్ జనరల్ సెక్రటరీగా నియమత్తులు అయ్యారు నియామక పత్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వల్ల దుర్గాప్రసాద్ గ , కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి దానియేలు ,మొక్క శేఖర్ గౌడ్ చేతుల మీదుగా జిల్లా కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియామక పత్రాన్ని అందుకున్నారు మండల కిసాన్ కేస్ అధ్యక్షుడిగా పనిచేస్తూ దా సరి ఐలయ్య, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడుగా ఉంటూ రైతులు, భూ నిర్వాసితుల రైతుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో పోరాడుతూ సౌమ్యుడిగా ఉంటూ వివాదాలకు తావు లేకుండా పనిచేస్తూ మండల స్థాయి నుండి జిల్లా నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదిగారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రాచబడి నాగేశ్వరావు , గడ్డం వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కొమ్మ వెంకన్న మండల వెంకన్న పచ్చిపాల వెంకట్ యాదవ్ రాచబండి చిదజీవి బోడ రవి పాల్గొని అభినందించారు.

# గాలి, వాన బీభత్సం

**దెబ్బతిన్న వెయ్యి ఎకరాల మామిడితోటలు**

**విరిగిపడ్డ 54 విద్యుత్ స్తంభాలు**

**మూడు గంటలపాటు విద్యుత్‌కు అంతరాయం**

**అప్రమత్తమై విద్యుత్‌ను పునరుద్ధరించిన యంత్రాంగం**

**సత్తుపల్లి, మే 08, ప్రభాతవార్త:**
గత వారం రోజుల నుండి తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం మూలంగా ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రాకుండా ఎండతీవ్రతకు ఇబ్బందులకు గురైన ప్రజలకు సోమ, మంగళవారాలు కురిసిన అకాల వర్షాల ప్రభావంగా వాతావరణం చల్ల బడటంతో కొంత ఉపశమనం లభించింది. సత్తుపల్లి నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో సత్తుపల్లిలో అక్కడక్కడ కురిసిన అకాల వర్షం, గాలి దుమ్ము బీభత్సం మూలంగా మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లింది. ఈ ఏడాది మామిడి కేవలం 60 శాతమే కాపు ఉండటంతో ఈ అకాల వర్షం, గాలి దుమ్ము ప్రభావం మూలంగా వేంసూరు, పెనుబల్లి మండలాల్లో తోటలపై ఆశలు పెట్టికున్న రైతాంగానికి గాలి దుమ్ము ప్రభావం మూలంగా మామిడి కాయలు నేల రాలడంతో ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఉద్యాన వన శాఖ అధికారుల లెక్కల ప్రకారం వేంసూరు, పెనుబల్లి మండలాల్లో వెయ్యి ఎకరాల మామిడి తోటల్లో చేతికి వచ్చినటువంటి మామిడి కాయలు గాలి దుమ్ము ప్రభావంగా నేల రాలాయాయని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ మామిడి తోటల కాపు అంతంత మాత్రంగా ఉండటం వల్ల ఈ అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావం వల్ల తోటలకు పెట్టిన పెట్టుబడులు సైతం ఈ ప్రకృతి ప్రభావం మూలంగా ఈ తోటలపై పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా గాలి దుమ్ముతో పాటు వచ్చిన అకాల వర్షం ప్రభావంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో చెట్లు మరియు కొమ్మలు విద్యుత్



స్తంభాల తీగలపై పడి 54 విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో ఆయా గ్రామాల్లో దాదాపు 3 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

సాయంత్రం సమయంలో గాలి దుమ్ముతో పాటు వచ్చిన ఈ వర్షం ప్రభావం మూలంగా పలు ప్రాంతాల్లో పొలాల్లో ఆరబెట్టిన వరి సైతం పరదాలు కప్పినా కూడా వర్షపునీటికి తడిచి ముద్దయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు, అప్రమత్తమైన అధికారులు : –**



సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సోమ, మంగళవారాలు గాలి దుమ్ముతోపాటు వచ్చిన అకాల వర్షం వల్ల పలు మండలాల్లో 54 విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతినగా, విద్యుత్‌కు మూడు గంటల పాటు అంతరాయం ఏర్పడగా, సమాచారం తెలుసుకున్న వెంటనే సత్తుపల్లి విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ ఎల్. రాములు, ఏడిఇ ప్రసాద్ బాబుల ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన ఆయా ప్రదేశాల వద్దకు వెళ్లి విరిగిపడిన స్తంభాల స్థానే కొత్త స్తంభాలు వేసి రాత్రికి రాత్రే విద్యుత్‌ను పునరుద్ధరించడం జరిగింది. ఈ అకాల వర్షం, గాలిదుమ్ము ప్రభావం మూలంగా పెనుబల్లి మండలంలోని టేకులపల్లి, కొప్పెనగుంట్ల, భవన్నపాలెం, పెరిగికుంట, వెంకటాపురం తదితర గ్రామాల్లో 31 విద్యుత్ స్తంభాలు, వేంసూరు మండలంలో రాయుడుపాలెం, గూడూరు, రామన్నపాలెం తదితర గ్రామాల్లో 15 విద్యుత్ స్తంభాలు, తల్లాడ మండలంలో అంజనాపురం, అన్నారుగూడెం గ్రామాల్లో మూడు విద్యుత్ స్తంభాలు, సత్తుపల్లి మండలంలో కిష్టాపురం, తుంబూరు గ్రామాల్లో రెండు విద్యుత్ స్తంభాల చొప్పున మొత్తం నియోజకవర్గ పరిధిలోని 54 విద్యుత్ స్తంభాలు దెబ్బ తినడంతో వాటి స్థానంలోనే కొత్తగా విద్యుత్ స్తంభాలు వేసి ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా అదే రోజు రాత్రి విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందని డిఈ ఎల్. రాములు తెలిపారు. పై గ్రామాల్లో విద్యుత్ లైన్లు పునరుద్ధరించడంలో యుద్ధ ప్రాతిపదికన పెనుబల్లి ఏడిఈ యాదగిరి, ఏఇ రవితేజ, సత్తుపల్లి ఏఈ శరత్‌బాబు, రూరల్ ఏఇ సుజాత, తల్లాడ ఏఇ రాజేష్, వేంసూరు ఏఇ అంకారావు, రాయుడుపాలెం ఏఇ అనీల్ కుమార్‌లు ఉన్నారు.

## నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలి : అదనపు కలెక్టర్

**ఖమ్మం,మే 8, ప్రభాతవార్త:**
2023-24 సంవత్సరము ఖరీఫ్ మిల్లింగ్ కొరకు కేటాయించిన ధాన్యము సిఎంఆర్ నిబంధనల మేరకు ఎఫ్‌సిఐకి బియ్యం అందించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం నూతన



కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్లర్లు, ఎఫ్‌సిఐ అధికారులతో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఆర్ బియ్యం తరలింపులో ఎదురు అవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. రైస్ మిల్లర్లకు ఇవ్వవలసిన గోనె సంచులు, ఎఫ్‌సిఐ వారి వద్ద బియ్యం దిగుమతి కొరకు సరిపడ స్థలం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెలాఖరుకు రైస్ మిల్లర్లందరూ ఇవ్వవలసినబియ్యం ఎఫ్‌సిఐకి అప్పగించవలసిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## సాయుధ విప్లవ యోధుడు సీతారామరాజు

**పివైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్**

**రఘునాథపాలెం, మే 8, ప్రభాతవార్త:**



గిరిజన ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులను రాజకీయ చైతన్యంచేసి బ్రిటిష్ వారిపై సాయుధ విప్లవ పోరాటాలు చేసిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ కొనియాడారు. రఘునాధపాలెం మండలం ర్యాంక తండాలో 100వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు అడవిలో తమ హక్కుల కోసం అడవి సంపద కోసం యుద్ధం చేసి నేలకొరిగిన విప్లవ వీరుడని అలాంటి యోధుడుని స్మరించుకోవడం గొప్ప అదృష్టమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి తూటాలకు ఎదురొడ్డి ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి మహానీయుడు స్ఫూర్తితో యువతి యువకులు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పాలకులు వ్యవహరిస్తున్నతీరును ఎండగట్టాలని అప్పుడు మాత్రమే నిజమైన అల్లూరికి నివాళులు అర్పించిన వారవుతున్నారని తన ప్రసంగంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ రమేష్, బాలోసింగ్, చంటి, బజావత్ శ్రీను, బాషా, కేలోతు పాప, కేలోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సీజన్‌కు సన్నద్ధమవ్వాలి

**కలెక్టర్ ప్రియాంక అలా**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే8 – ప్రభాతవార్త:**
రాబోయే వ్యవసాయ సీజన్‌కు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో విత్తనాలు- ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో సాగు విస్తీర్ణానికి తగినన్ని పత్తి, మొక్కజొన్న, మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.విత్తనాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్ గరిష్ట అమ్మకపు ధర రూ.864 మించకుండా చూడాలన్నారు. నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని నివేదికలను వెల్లడిస్తున్న దృష్ట్యా సాగు విస్తీర్ణం పెరుగుదలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారులు, డీలర్లకు సూచించారు. నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టే డీలర్లపై చట్టప్రకారం కఠిన చర్యలుంటాయన్నారు.




జిల్లావ్యాప్తంగా పత్తి 2,16,625 ఎకరాల్లో, మొక్కజొన్న 60,200 ఎకరాల్లో మిరప 32,168 ఎకరాల సాగుకు ప్రణాళిక ఉందని, దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. విడి విత్తనాలు, గడ్డ సంచుల్లో అమ్మే వాటిని రైతులు కొనుగోలు చేయవద్దని కోరారు. వ్యవసాయశాఖాధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణల ప్రకారం అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధిహామి పథకంలో చెరువుల పూడిక తీసిన మట్టిని వ్యవసాయ భూముల్లో వాడుకునేలా రైతులకు అవగాహనను కల్పించాలన్నారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఉద్యాన – పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకారశాఖ అధికారి ఖుర్షిద్, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలి

## సమీక్ష సమావేశంలో రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్



**ఖమ్మం, మే 8, ప్రభాతవార్త:**

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర్ నంద్ మిశ్రాలతో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు దగ్గర్లో ఉన్నట్లు స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్‌కు ముందు సైలెన్స్ పీరియడ్‌లో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సమానమని, ప్రతి ఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి చెక్ పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జనసమ్మర్దం ఉన్న ఆవాసాల్లో, వీధుల్లో, గల్లిలో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహరా చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ టర్నోవర్ తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లను భయబ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే క్విక్ రెస్పాన్స్ టీమ్‌కి సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని, గూడ్స్ సెక్షన్‌లోను తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. ఫంక్షన్‌హాళ్లలో శుభకార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక కుల సంఘాల సమావేశాలు, ఫెక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, ఫంక్షన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, పరిష్కరించాలని, ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలని అన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల సందర్శన చేస్తూ ఉండాలన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్‌లపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు. వ్యయ పరిశీలకులు శంకరనంద్ మిశ్రా మాట్లాడుతూ ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలు గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకై చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు. సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పోలింగ్ సిబ్బంది విధులకు హాజరుకావాలి

**జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్**

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ అధికారుల విధుల నిర్వహణపై ఉపాధ్యాయ యూనియన్లతో రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద శాతం పోలింగ్ సిబ్బంది పోలింగ్ విధులకు హాజరుకావాలన్నారు. పోలింగ్ సామాగ్రి తీసుకొనుటకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన అన్నారు. చల్లని త్రాగునీరు, అల్పాహారం, బోజన సౌకర్యం కల్పించామన్నారు. పోలింగ్ కేంద్రాలను పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కేంద్రంనుండి రిసెప్షన్ కేంద్రానికి తిరిగి ప్రధాన కార్యస్థానానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఇడిసిలు జారీ చేసినట్లు, వీటిద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారితోషకం చెల్లిస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌తో పాటు, వెల్ఫేర్ కిట్ అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సిబ్బంది సౌకర్యార్ధం అన్నిరకాల చర్యలు చేపడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, పిఆర్టియు ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఎస్టీయూ ప్రతినిధులు మాధవరావు, ఎస్‌కె కరామత్ అలీ, టిఎస్‌టిటిఎఫ్ ప్రతినిధులు పాపాలాల్, మంగ్యా నాయక్, టిఎస్ యుటిఎఫ్ ప్రతినిధులు రంజాన్, జీవిఎన్‌ఎం రావు, ఎస్టీఎఫ్ ప్రతినిధులు యాదగిరి,మన్సూర్, టిపిటిఎఫ్ ప్రతినిధులు విజయ్, నాగేశ్వరరావు, ఆర్యుపిపిటిఎస్ ప్రతినిధులు సుచరిత, ఉమాదేవి, టిఎస్టీహెచ్‌ఎంఎ ప్రతినిధులు వీరస్వామి, పిఆర్టీయుటిఎస్ ప్రతినిధులు రంగారావు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ఖమ్మం కల్చరల్, మే 8, ప్రభాతవార్త:**

ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ రెడ్ క్రిసెంట్ మూవ్‌మెంట్ ఫౌండర్ జీన్ హెన్రీ డ్యూనంట్ పేరున జన్మదినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే బ్లడ్ డోనేషన్ క్యాంపు ఇండియన్ రెడ్ క్రాస్ అనుబంధ సంస్థ ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారిచే జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆఫీసు నందు మంగళవారం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ బ్లడ్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ముందుగా జీన్ హెన్రి డ్యూనంట్ చిత్రపటంకు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బ్లడ్ డోనేషన్‌కు 56 మంది యువతీ యువకులు పాల్గొని బ్లడ్ డోనేషన్ వేశారు. ఈ బ్లడ్ ప్యాకెట్స్‌ను గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకుకు తరలించనైనది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ బ్లడ్ డోనేషన్ పట్ల యువతి యువకులకు అవగాహన కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు బ్లడ్ డోనేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాదినేని జనార్ధన్‌రావు, ప్రధాన కార్యదర్శి యస్.సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్ధన్‌రావు, ఖమ్మంజిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఈసి మెంబర్స్, కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి, వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు,అనాసి రాధాకృష్ణ, సాదినేని వెంకటేశ్వరరావు, తాత రాఘవయ్య, జె.ఉపేందర్‌రెడ్డి, టిఎస్‌రాజు, గట్టు మోహన్‌రావు, జి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 8 ః**



సంక్షేమ విభాగంలో విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి అని, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏరియా పర్సనల్ డిపార్టుమెంటు అధికారులు పీవోఏలు, డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్ స్టాఫ్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి డిపార్టుమెంటులో పనిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. టైమ్ బాండ్, క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ పాలసీలు తదితర అంశాలను సంమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం అవినాష్, సీనియర్ పీవోలు ఎస్.శ్రీనివాస్, రామేశ్వర్‌రావు, మధు, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న విత్తనం మహావృక్షమైంది

- వందలాది మంది చిన్నారులకు సంకల్ప నీడనిస్తోంది
- ఈ సేవలు మరింత విస్తృతం కావాలి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిరణ్, ఆర్టీసీ వైద్యాదికారి ఎ.వి.గిరిసింహారావు
- సంకల్ప ఆధ్వర్యంలో ప్రపంచ తలసేన దినోత్సవం



**కార్పొరేషన్, మే 8, ప్రభాతవార్త:**

పదిహేనేళ్ల క్రితం నలుగురు ఐదుగురు చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వేసిన చిన్న విత్తనం నేడు మహా వృక్షమైందని ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రుడావత్ కిరణ్, ఆర్టీసి సీనియర్ వైద్యాదికారి ఎ.వి.గిరిసింహారావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని గుప్త కోణార్క్ హోటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో తలసేమియాతో బాధపడుతున్న వందలాది మంది చిన్నారులకు వైద్యసేవలు అందించడం గొప్ప విషయమన్నారు. వైద్యుల సహకారం, సంస్థ బాద్యుల చేయూతతో తలసేమియా చిన్నారులు నిశ్చింతంగా జీవిస్తున్నారని అన్నారు. డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ తలసేమియాపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యాది నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సంస్థ బాద్యులు పి.అనిత మాట్లాడుతూ సంకల్ప ఆధ్వర్యంలో 250 మంది పిల్లలకు ఉచిత మెడిసిన్, రక్తం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 11 మంది చిన్నారులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, వైద్యులు డి.నారయణమూర్తి, డాక్టర్ సాయి భార్గవ్, డాక్టర్ లక్ష్మీదీప, లలిత, రజిత, పి.పావని, అనురాధ, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరీటి, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో ఉత్తుత్తి వైద్య సేవలు

**- రోగులపట్ల కానరాని కారుణ్యం- యాజమాన్య ప్రకటనలు, ప్రగల్బాలకే పరిమితం**
**- మెయిన్ హాస్పిటల్‌ను సందర్శించిన ఏఐటీయూసీ బృందం**

*కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:*
సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రధాన ఆస్పత్రిని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో రోగుల సేవలు రోజురోజుకు క్షీణిస్తున్నాయని, యాజమాన్యం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ప్రకటనలు చేయడం తప్ప చేసేదేమీ లేదని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎండననక, వాననక అహర్నిశలు కష్టించి తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణికి లాభాల సిరులు కురిపిస్తుంటే యాజమాన్యం కారిమ్రకఉల సంక్షేమాన్ని ప్రకటనలకే పరిమితం చేసం కార్మికుల ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపుతుందని అన్నారు. కారఙ్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సి న అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉందని, సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో రోగులకు సరైన వైద్యం, సౌకర్యాలు అందక నానా యాతన పడుతున్నారని, క్యాజువాలిటీ అత్యవసర చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగులకు వారు వచ్చిన



వాహనం నుంచి దిగి డాక్టర్ వద్దకు వెళ్లడానికి కనీసం స్ట్రెచర్, వీల్ చైర్ సౌకర్యం కల్పించడం లేదని అన్నారు. సరైన సంఖ్యలో ఫార్మాసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారని, వేసవికాలంలో ఓపీలో , ఓపీలో రోగులు తాగడానికి మంచినీటి సదుపాయం కూడా లేదన్నారు. ఆస్పత్రిలో కోతుల, కుకనకల సంచారం బజార్‌ను తలపిస్తుందని, లేకపోతే ఐఎంఈ, పీఎంఈలకు అన్ని ఏరియాల నుంచి కార్మికులు ఫిట్‌నెస్ కోసం వస్తుంటారని, వారికి ఇక్కడ చుక్కలు కనపడుతున్నాయన్నారు.



రోగాలు లేని వారికి రోగాలు ఉన్నాయని తిప్పుతున్నారని, రోగుల బాత్‌రూమ్స్, యూరినల్స్, పడకలు ఎంతో అపరిశుభ్రంగా ఉండి వాటిని వాడలేని విధంగా తయారయ్యాయని, రిఫరల్ ద్వారా కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్లిన రోగులకు అక్కడి డాక్టర్లు రాసిన మందులు ఇక్కడ ఇవ్వరని, వాటి స్థానంలో సబ్సిట్యూట్ మందులు ఇస్తారని, అవి సరిగా పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవి కూడా నాణ్యతలేని ఎల్వాన్లో కొనుగోలు చేసిన మందులు అని, అదే విధంగా అంబులెన్సులు కూడా అందుబాటులో ఉండటం లేదని అన్నారు. ఈ పరిశీలనలో వంగా వెంకట్, మల్లికార్జున్‌రావు, శ్రీనివాస్, క్రిష్టఫర్, తోటరాజు, లక్ష్మీనారాయణ, రత్నం, శాంతి ఉన్నారు.

**రిటైర్డ్ అయిన కార్మికుల వైద్య ఖర్చులకు**

# అపరిమితంగా అవకాశం కల్పించాలి

**- బీఎంఎస్ నాయకుల వినతి**

*కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థలో రిటైర్డ్ అయిన కార్మికుల వైద్య సౌకర్యంలో క్లిష్టమైన జబ్బులు వైద్య ఖర్చులు అపరిమిత్తంగా కోలిండియా మాదిరిగా అవకాశం కల్పించాలని ఏబీకేఎంఎస్, బీఎంఎస్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ ట్రస్టు బోర్డు సభ్యుడు మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు. మోడీఫైడ్ స్కీంలో భాగంగా గుండె జబ్బులు, కిడ్నీ జబ్బు లు, క్యాన్సర్, పక్షవాతం ప్రమాదాలు మొదలైన క్లిష్టమైన వ్యాధులకు వైద్య ఖర్చులు అపరిమి



తతంగా ఉండాలని కోలిండియా మాదిరిగా వెంటనే సింగరేణిలో అమలు చేయాలని కోరుతూ యాజమాన్యానికి వినతి పత్రం ఇఆచ్చారు. ఇది మోడీఫైడ్ స్కీం స్ఫూర్తికి విరుద్ధం అని, కోలిండియాలో కార్మికులు పొందుతున్న ప్రయోజ నానికి భిన్నంగా అమలు చేస్తున్న మూలాన పదవీ విరమణ పొందిన కార్మికులు ఎనిమిది లక్షల ప్రయోజనం ఖర్చు అయిన తర్వాత తదుపరి వైద్య సౌకర్యం అందక అనారోగ్యంతో బాధపడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై అనేకసార్లు యాజమాన్యానికి విన్నవించినా నిర్లక్ష్యంగానే ప్రవర్తిస్తున్నారన్నారు. డైరెక్టర్ (పా)కు జీఎం పర్సనల్ హనుమంతరావు ద్వారా మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడినడ, పెల్లి రాజేశ్వరరావు, సుందర్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**- పోలింగ్ పూర్తయ్యేవరకు చెక్‌పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

*కొత్తగూడెం క్రైం, మే 8 - ప్రభాతవార్త:*
అక్రమ నగదు, మద్యంరవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని, పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు చెక్‌పోస్టుల వద్ద పనిచేసే సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లాలోని ఇల్లెందు డివిజన్‌లోని అంతర్‌జిల్లా చెక్‌పోస్టులను ఆయన తనిఖీ చేశారు. బొమ్మనపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఇల్లెందు, లలితాపురం చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. సింగరేణి ఎయిడెడ్ హైస్కూల్‌లో స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ



సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట



నలు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐ కరుణాకర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్సై సందీప్, సిబ్బంది పాల్గొన్నారు.

-

## ఖమ్మం కోర్టు టైపిస్ట్ దస్తగిరి మరణం

*ఖమ్మం లీగల్, మే 8, ప్రభాతవార్త:*
ఖమ్మం కోర్టు ఆవరణలో టైపిస్ట్‌గా పనిచేస్తున్న దస్తగిరి బుధవారం మరణించారు. ఆయన 1965లో జన్మించారు. విద్యాభ్యాసం స్థానిక మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో టెన్త్‌వరకు ఏఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఆ తర్వాత డిగ్రీ చేస్తూనే 1984లో కోర్టులో జాబ్‌టైపిస్ట్‌గా తన జీవితం ప్రారంభించిన దస్తగిరి తన చివరిశ్వాస వరకు 40 సంవత్స రాలు కోర్టులోనే గడిపారు. బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకట్, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఐఎఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, కార్యదర్శి ఒరుగంటి శేషగిరిరావు, మువ్వా నాగేశ్వరరావు, బిచ్చాల తిరుమలరావు, జమ్ముల శరత్ కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ ఒక మంచి మిత్రుడుని కోల్పోయామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## గొల్లగూడెంలో మెడికల్ క్యాంపు



*లక్ష్మీదేవిపల్లి, మే 8 - ప్రభాతవార్త:*
జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు వర్షాకాలంలో వచ్చే మలేరియాను ముందుగా గుర్తించేందుకు గాను అసింటోమేటిక్ ఫీవర్ సర్వే నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేందర్ం వైద్యాధికారి స్వప్న ఆధ్వర్యంలో బంగారుచెలక ఉప ఆరోగ్య కేంద్రం గొల్లగూడెం గ్రామంలో బుధవారం మెడికల్ క్యాంపును నిర్వహించారు. మలేరియా నివారణ అధికారి డాక్టర్ స్పందన సందర్శించి గ్రామంలో అందరికీ రకనతపూతలు సేకరించి వాటిని పీహెచ్‌సీలో ఉన్న ల్యాబ్‌కు పంపి మెక్రో స్కోపి ద్వారా పరీక్షలు నిర్వహించి ఎవరికైనా మలేరియా వచ్చినట్లు అయితే వెంటనే మలేరియా చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి ఆశయాల సాధనకు ఉద్యమిద్దాం



*పాల్వంచ టౌన్, మే 8 - ప్రభాతవార్త:*
మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధనకై ఉద్యమిద్దామని ఇఫ్టూ జిల్లా నాయకుడు నిమనమల రాంబాబు అన్నారు. సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా మాస్‌లైన్ పార్టీ కార్యాలయం లో నివాళులర్పించారు. బ్రిటీష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ, దళిత అన్ని వర్గాల పేదలకు అండగా నిలిచి ప్రజా ఉద్యమాలు నిర్వహిం చారన్నారు. సీతారామారాజు ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సమసమాజ స్థాపన కోసం సాంప్రదాయ ఆయుధమైన ఇల్లంబును ఎక్కుపెట్టి ఉద్యమిస్తుంటే తెల్లదొరలు కుట్రపన్ని అతన్ని స్వయంగా ఎదిరించలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం రమేష్, నీలం భాస్కర్, నాగరాజు, కే.భాస్కర్, గోనెల రమేష్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, మే 8 - ప్రభాతవార్త:*
పట్టణంలోని సీతారాంపట్నంకు చెందిన బోళ్ల శ్రీనివాసరావు అనే కిరాణాషాపు నిర్వాహకుడు వడదెబ్బతో బుధవారం మృతి చెందారు. బుధవారం మద్యాహ్నం శ్రీనివాసరావు ఒక్కసారిగా కళ్లు తిరిగి కింద పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీనివాసరావు వడదెబ్బకు మృతి చెందినట్లు తెలిపారు.






## రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి

### -ఎన్నికల కోడ్ ఉన్నందున

### తూ .. తూ మంత్రంగా సర్వసభ్యసమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలని పర్ణశాల ఎంపీటీసీ తెల్లం భీమరాజు సర్వసభ్యసమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ రేసులక్ష్మి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు పాల్గొని మాట్లాడుతూ ... తాలిపేరు ఎడమ ప్రధాన కాలువ ద్వారా రెండవ పంటకు దుమ్ముగూడెం మండలానికి సాగునీరు అందించలేమని, అధికారులు ముందుగా ప్రకటన చేసిన సీడ్ కంపెనీలు ఇచ్చే విత్తనాలు వేసి ఆడ, మగ సీడ్ పంటలు పండిస్తున్న కొంతమంది రైతులకు ఎలా నీరు ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. రైతులందరిని సమానంగా చూడాలని, కొంతమందికి మాత్రమే లబ్ధి చేకూరేలా వ్యవహరించకూడదని సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఎన్నికల కోడ్ ఉన్నందున సర్పంచ్‌ల పదవి కాలం ముగిసినందున తూ .. తూ .. మంత్రంగానే దుమ్ముగూడెం మండలం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దుమ్ముగూడెం ఎంపీడీవో ఈదయ్య, జడ్పీటీసీ యల్లం సీతమ్మ, ఎంపీవో ముత్యాలరావు, పలు శాఖల అధికారుల అధికారులు, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సహాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం గొంపల్లి గ్రామంలో భయ్యా రాజారావు నిరుపేద కుటుంబం. రెక్కాడితే కానీ డొక్కాడని రాజారావు అనారోగ్యానికి గురై ఆసుపత్రికి వెళ్ళగా కడుపులో ప్రేగు ఇన్‌ఫెక్షన్ అయిందని, వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలపడంతో దిక్కుతోచని స్థితిలో నిరాశకు తీవ్ర నిరాశకు లోనయాడు. విషయం తెలుసుకున్న తన చిన్న నాటి బాల్యమిత్రుడు కొంగూరి వెంకటేశ్వర్లు పరామర్శించాడు. తమతో చర్లలోని జడ్పీహెచ్ఎస్‌లో 1990 -1991లో 10వ తరగతి చదువుకున్న మిత్రులకు వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందించగా మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. దీంతో చర్ల మండల వాసులు 1990 -1991లో చదువుకున్న బ్యాచ్ మిత్రులు ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా ఇస్తారని, ఇలాగే వారి సేవలు కొనసాగాలని కోతాబు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎదారి సత్యనారాయణ, పున్నం రామకృష్ణ, రాజేశ్వరి, గొంగూరి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రవి, మన్యం లోకేష్, కొంగూరు రామకృష్ణ, తడికెల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఎ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :

2024 -2025 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 8 (భద్రాద్రికొత్తగూడెం 07, ఖమ్మం 01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో నడుపబడుతున్న ఇంటర్మీడియట్ మొదటి విద్యాసంవత్సరంనకు సీబీఎస్‌సీ సిలబస్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ప్రవేశం పొందుటకు, 2023 -2024వ విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుంచి ఈ నెల 9వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ధరఖాస్తులను కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంఆర్ఎస్ గండుగులపల్లి (బాలికలు) ఎంపీసీ 09, సీఈసీ 27, ఫోన్ నెంబర్ 9948 933010, ఈఎంఆర్ఎస్ పాల్వంచ (బాలికలు) ఎంపీసీ 06, బైపీసీ 01, సీఈసీ 26, ఫోన్ నెంబర్ (83 17556 8 3 4) ఈఎంఆర్ఎస్ బేతులపల్లి (బాలుర) బైపీసీ 15, సీఈసీ 15 ఫోన్ నెంబర్ (70 32 26 67 92), ఈఎంఆర్ఎస్ దుమ్ముగూడెం (బాలురు/బాలికలు) ఎంపీసీ 9, సీట్లకు (బాలురు 02, బాలికలు 07), హెచ్ఈసీ 12 సీట్లకు గాను (బాలురు 4, బాలికలు 08, ఎంపీసీ 9 సీట్లకు గాను బాలికలు 06, బైపీసీ 15 సీట్లకు గాను బాలురు 8, బాలికలు 7, సీఈసీ 25 సీట్లకు గాను బాలురు 12, బాలికలు 13, ఫోన్ నెంబర్ (98 85 87 16 70), ఈఎంఆర్ఎస్ ములకలపల్లి (బాలురు/బాలికలు) ఎంపీసీ 16 సీట్లకు గాను బాలురు 6, బాలికలు 10, బైపీసీ 20 సీట్లకు గాను బాలురు 15, బాలికలు 5, సీఈసీ 13 సీట్లకు గాను బాలురు 3, బాలికలు 10, ఫోన్ నెంబర్ (70 134 97 9 1 5), ఈఎంఆర్ఎస్ సింగరేణి (బాలురు/బాలికలు) బైపీసీ -14 సీట్లు, సీఈసీ 26 సీట్లకు (బాలురు 12, బాలికలు 14 ఫోన్



నెంబర్ (944 080 1575)లు అని తెలియజేశారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను పైన చూపిన ఈఎంఆర్ఎస్ విద్యాలలయాలలో ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు చేసుకున్న విద్యార్థిని, విద్యార్థుల ఎంపికలో పదవ తరగతి సీబీఎస్/సీబీఎస్ఈ మెరిట్ మార్కుల ఆధారంగా కౌన్సిలింగ్‌లో తమకు అడ్మిషన్ ఇవ్వబడునని, అట్టి కౌన్సిలింగ్ ఈ నెల 24వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఈఎంఆర్ఎస్ చర్ల (భద్రాచలం) నందు నిర్వహించబడునని తెలియజేశారు. కావున గిరిజన విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ధరఖాస్తు ఫారాలు సంబంధిత విద్యాలయాలలో లభించుననీ, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు, నోడల్ ప్రిన్సిపల్ పూజల వీరస్వామి తెలిపారు.

## బాటసారులకు నిలయం ఈ బస్టాండ్

### -ప్రహరీ నిర్మించారు ..

### ప్రారంభించేది ఎప్పుడు ..?

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నిత్యం ప్రయాణీకులు రద్దీగా ఉంటుంది. మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్న అత్యధికంగా డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో నిత్యం ప్రయాణిస్తుంటారు. ఇంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో సైతం కాకుండా వేలేరుపాడు, కుక్కునూరు, రాజమండ్రి అయిన ఆంధ్రా ప్రాంతాలు వెళ్ళేందుకు సరిహద్దు సెంటర్‌గా కొనసాగుతున్న బూర్గంపహాడ్‌లో బస్టాండ్ నిరుపయోగంగా ఉంటుంది. అశ్వారావుపేట నుంచి హైద్రాబాద్, ఖమ్మం, రాజమండ్రి వెళ్ళాలన్నా, రావాలన్న ప్రధానమార్గం బూర్గంపహాడ్. రాష్ట్రంలో ఏ జిల్లాకైనా వెళ్ళాలన్నా భద్రాచలం ఎవరు పుణ్యక్షేత్రంకు వెళ్ళాలన్న ఈ మార్గం గుండానే వెళ్ళాలి.



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా, భద్రాద్రికొత్తగూడెం జిల్లా సరిహద్దు మండలంగా ఉన్న ఈ బస్టాండ్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధతో తక్షణమే పునఃప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. పేరుకే మండల కేంద్రం కానీ, నిలబడడానికి మహిళలకు, పురుషులకు చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. నిత్యం వందలాది మంది ప్రభుత్వ కార్యాలయాలకు బ్యాంకులకు ఏదో ఒక పని నిమిత్తం వస్తూ పోతుంటారని, ముఖ్యంగా డ్వాక్రా మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. కనుక ఇకనైనా బస్టాండ్‌ను తక్షణమే తిరిగి ప్రారంభించాలని కోరుతున్నారు.

ఈ బస్టాండ్‌ను 1991 జనవరి నెలలో అప్పటి మంత్రిగా పనిచేసిన జలగం ప్రసాద్‌రావు ప్రారంభించారు. నాటి శాసనసభ్యుడు కుంజా భిక్షం అధ్యక్షతన పార్లమెంట్ శాసనసభ్యుడు కమల కుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లక్షలు పెట్టి కట్టిన ప్రభుత్వ ఆస్తి ఈ రోజు సంచార కుటుంబాలకు వలస కులీలకు నివాసంగా మారింది. కొసమెరుపు ఏమిటంటే పంచాయతీ ప్రభుత్వ స్థలం ఎక్కడా లేదని బస్టాండ్‌ను వారంతపు సంతగా ఉపయోగించడం విశేషం. దీనిపై ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి పునఃరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్రహరీ నిర్మించడంతో బస్టాండ్‌ను పునరుద్ధరిస్తారని ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. షాపింగ్ రూమ్ కట్టినా నిరుద్యోగులకు ఉపాధి, ఆర్టీసీకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## తలసేమియా వ్యాధిని అరికట్టాలి

### -ప్రతిఒక్కరూ రక్తదానం చేసి

### తోటివారి ప్రాణాలను కాపాడండి

### -ఐఆర్‌సీఎస్ జిల్లా కన్వీనర్

### డా.ఎస్.ఎల్.కాంతారావు

భద్రాచలం, ప్రభాతవార్త :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ తలసేమియా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.ఎల్.కాంతారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ .. తలసేమియా వ్యాధి పుట్టుకతో సంక్రమించే తీవ్రమైన వ్యాధి అని, వారికి జీవితాంతం అవసరాన్ని బట్టి నెలకు, రెండు నెలలకు, లేదా మూడు నెలలకు, ఆరు నెలలు సంవత్సరానికి గాని రక్తాన్ని ఎక్కించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డా.వి.జయభారతి మాట్లాడుతూ .. తలసేమియా వ్యాధి నివారణ ప్రజలందరి




బాధ్యత అని, తలసేమియా, సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు గర్భిణీ స్త్రీలందరూ చేయించుకోవాలని, ఈ పరీక్షలు ఐటీసీ పేపర్ బోర్డు వారి సహకారంతో ఐఆర్‌సీఎస్ రక్తనిధికేంద్రం నందు ఉచితంగా చేస్తున్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా డా.పి.రాజశేఖర్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న క్రాంతికిరణ్ అనే బాలుడికి పరీక్షలు నిర్వహించి, ఇప్పటి వరకు సుమారు 312 సార్లు రక్తం ఎక్కించడంతో బ్లడ్ ట్రాన్స్‌ఫుజన్ చేశారు. అదేవిధంగా ప్రవశ్య అనే బాలికకు ఇప్పటి వరకు 215 సార్లు రక్తం ఎక్కించడంతో పరీక్షలు నిర్వహించి రక్తం ఎక్కించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ కార్యవర్గ సభ్యులు వై. వెంకటనారాయణ, టీ.సిద్దులు, జీ.శంకర్‌రావు, డా.భాను ప్రసాద్, పీ.కామేశ్వరరావు, లయన్ బీ.వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, జి.రాజారెడ్డి, పీ.దేశప్ప, లయన్ జీ.వెంకటాచారి, డా.గ్రాపా విజయ్‌లు పాల్గొని ప్రజలు, యువత స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అనంతరం రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన బ్లడ్ ఆర్గనైజర్స్ కొప్పుల మురళీ (మథర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్), వెంకట్, ఎం.గణేష్, భరత్‌తో పాటు బుధవారం రక్తదానం చేసిన ఏ.వెంకన్న, ఆర్.వినయ్‌కుమార్, ఎస్.ఈశ్వర్‌రావు, వీ.తరుణ్‌లను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారుతీ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు ఆది, ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారూ మాకిదేంఖర్మ

- అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ గతి ఇంతేనా
- పట్టణాన్ని తవ్విపారేశారు
- ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు
- ఏడాది దాటినా దిక్కూమొక్కూ లేదు
- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే లోపం జరిగింది
- మీ పాలనలోనూ ఇదే దుస్థితా
- ప్రభుత్వాన్ని కదిలించలేరా

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట పట్టణ ఘన చరిత్రను మళ్ళీ గుర్తు చేయక్కర్లేదు. పైగా ఇప్పుడు నియోజకవర్గ హెడ్క్వార్టర్ హోదా కూడాను. ఆంధ్రాకి ముఖద్వారమనే మరో మెరిట్. ఐనా ఈరోజున టౌన్‌లోకి వచ్చి చూస్తే ముక్కునవేలేసుకుంటారు. నగరవీధుల్లో రహదారుల్ని తవ్విపారేసి నెలలు గడుస్తున్నాయి. సుందరీకరణ పేరుతో ఉన్నదాన్ని నాశనం చేశారు. పోయిన బిఆర్ఎస్ హయాంలో ఈ విధ్వంసానికి పునాదులు పడ్డాయి. విధ్వంసం అనే పదాన్ని వాడటం ఇక్కడ సబబు కాదేమో. అప్పటి ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు మంచే చేయాలని సంకల్పించారు. కాకపోతే అదికాస్తా విధ్వంస రూపందాల్చినందున కాస్త పదాన్ని కటువుగా వాడాల్సి వచ్చింది. పరిస్థితి అంత ఇబ్బంది కరంగా తయారయింది. అటు భద్రాచలం రోడ్ మొదలుకుని ఇటు రాజమండ్రి దారిలో కాకతీయ గేటు దాకా ప్రధాన రహదారిని పాడు చేశారు. డివైడరన్నారు.,అందులో విద్యుత్‌కాంతులన్నారు.,ఇంకేముంది రహదారిని వెడల్పుచేసేస్తున్నామన్నారు.,మురుగునీటి సమస్య లేకుండా రోడ్డుకి అటూ ఇటూ పక్కా డ్రైనేజ్ అన్నారు.,ఆంధ్రావాళ్ళు అశ్వారావుపేటలో అడుగుపెట్టగానే మన మహానగర వైభవాన్ని చూసి కళ్ళు తిరిగి కింద పడాలని బడాయిలు పోయారు.,అబ్బో ఒకటేంటిలెండి చెప్పుకుంటూ పోతే చాలానే ఉంది. ఐతే చివరికి ప్రజలకు మిగిలిందేంటి. చేతులారా పాడుపెట్టిన వ్యవస్థ. భద్రాచలం రోడ్‌లో హెచ్‌పి బంకు సమీపం నుంచి ఇటు పోలీస్ స్టేషన్ వైపు చూడండి. ప్రధాన వ్యాపార మార్గాన్ని ఎంతెలా నాశనం చేశారో ? ఇరువైపులా విస్తరణకోసమంటూ దాదాపు ఆరుమాసాల క్రితమే తవ్వకాలు మొదలెట్టి, అసంపూర్తిగా వదిలేసినప్పుడు అవస్థలు మరి ఇలా ఉండవా. దుకాణ సముదాయాలముందు వ్యాపారులు నిర్మించుకున్న



తాత్కాలిక షెడ్‌లను గడచిన అసెంబ్లీ ఎన్నికలముందు తొలగించేశారు. ఇంకేముంది సర్గతుల్యమౌతుందనుకున్నారంతా. తవ్వకాలు జరిగాయి కానీ పనులు సాగలేదు. అండర్‌గ్రౌండ్ మంచినీళ్ళ పైపులు, విద్యుత్ లైన్లు ఈ వ్యవస్థలన్నింటినీ సరిచేస్తేనే తప్ప ఒక్కడుగు ముందుకు పడదు. వాటికి ఈ బడ్జెట్ చాలదు. అదనంగా మరో 60లక్షలకు పైగా కావాలని ఆ రెండు శాఖలూ అంచనాలందించాయి. అసలుకే దిక్కులేదంటే మళ్ళీ ఇదో కొసరు. ఇకపోతే ఖమ్మం రోడ్‌లోని పేరాయగూడెం నుంచి రాజమండ్రి వైపు కాకతీయ గేటుదాకా డివైడర్ పనులు మొదలెట్టి అర్థాంతరంగా ఆపారు. వీటికి అమర్చిన రాళ్ళు నిర్ణీత కొలతల్లో లేవని ఆర్అండ్‌బి అధికారులు ఆమధ్యన పనులు ఆపారు. ఆ తర్వాత ఇంజనీర్లు ఏం రాజీపడ్డారో బయటకు రాలేదు కానీ, ఆ అభ్యంతరకర రాళ్ళతోనే సరిపెట్టుకున్నారు. అయినా ఈ భాగం కూడా 50శాతానికి పైగా అసంపూర్తిగా ఉన్నది.

**మంజూరులోనే దగా**

మాజీ ఎంఎల్ఎ మెచ్చా నాగశ్వరరావు ఎంతో కష్టపడి ఈ పనులను మంజూరు చేయించారు. నాటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కూడా ఆయన కష్టపడి ఒప్పించారు. ఆర్‌సి ఎంఅండ్ఈ/1785/ డిఎంఎఫ్/సిఎం/2023 జిఓ నెంబర్: 54/09.03.2023 ద్వారా రూ.23.50కోట్ల నిధులను ఈ అవసరాలకు మెచ్చా సాధించారు. 119/0 కిలోమాటర్ మొదలు 121/0 దాకా సిఆర్ఎస్ మ్యాషనరి డివైడర్, సిసి డ్రెయిన్ ల నిర్మాణానికి, అలానే భద్రాచలం రోడ్‌లోని రహదారి విస్తరణ అక్కడా డివైడర్, సెంట్రల్ లైటింగ్ కోసమని నాగేశ్వరరావు ఇంత శ్రమించారు. ఈ మంజూరులోనే దగా ఉన్నదనే విమర్శకు ఇప్పుడు వివరణ ఇస్తున్నాం. నిజానికి ఈ గ్రాంట్ "జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్" నిధులనుంచి ఇవ్వాలని జీఓలో నిర్దేశించారు. ఇదే జరిగి ఉంటే ఈ పనులు ఎప్పుడో అయ్యేవి. ఎందుకంటే ఈ గ్రాంగ్‌కింద డబ్బులకి కొదవ ఉండదు. ఎప్పుడూ కలెక్టర ఖాతాలో సిద్ధంగా ఉంటాయి. కానీ ఇక్కడే తేడా జరిగింది. అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ గ్రాంట్‌ని మినరల్ ట్రస్ట్‌నుంచి తప్పించి, రహదారులు భవనాల శాఖకు బదలాయించారు. ఇంకేముంది అంతా గల్లంతయింది. వీళ్ళ దగ్గర డబ్బులు లేవు. (ఇప్పుడూ అదే పరిస్థితి). కాంట్రాక్టర్లు ఎవరూ పనులు చేయడానికి ముందుకు రాలేదు. కానీ మెచ్చా నాగేశ్వరరావు ఎవరినో బతిమాలి ఎలక్షన్ కాబట్టి ఆరోజున పనులకు కొబ్బరికాయ కొట్టించి మమ అనిపించారు. ఎన్నికలయ్యాయి.,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నెలలు గడుస్తున్నాయి. చూస్తూ చూస్తూ ఐదుమాసాలు గడిచాయి. మరి సెంట్రల్ లైటింగ్ ప్రగతి అంగుళం కూడా ముందుకు సాగలేదెందుకు. దీనికోసం మీరు చేస్తున్న కృషి ఏమిటో కనీసం ప్రజలకు తెలియాలి కదా. ఇప్పటికిప్పుడు ఐపోవాలని ఎవరూ అనరు. ఇందుకోసం యంత్రాంగం ఏమేరకు శ్రమిస్తున్నదో కూడా తెలియడంలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో లోపాలు జరిగిన మాట యదార్థం. అంత మాత్రాన మరి వదిలేసి కూర్చుందామా ? ఆన్‌గోయింగ్ వర్కుల విషయంలో ఇదేనా బాధ్యత ? ఏమైనా అంటే ఇదిగో పార్లమెంట్ ఎన్నికలయ్యాక పనులు వేగం పుంజుకుంటాయని అంటారు. అసలామాటకొస్తే ఆర్అండ్‌బిలో డబ్బులే లేవు. చివరికి అశ్వారావుపేట పట్టణ భవిష్యత్తు ఎటుపోతుందో..

# మహిళలు ఓటు చైతన్యాన్ని చాటాలి

**కలెక్టర్ ప్రియాంక అలా**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే8 - ప్రభాతవార్త:**



పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు చైతన్యాన్ని చాటేలా ప్రతి మహిళా తన ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఓటు అవగాహన, చైతన్య కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ వారి ఓటుహక్కును విజ్ఞతతో వినియోగించుకోవాలన్నారు. సమర్థ లైనవారికి వేసే ఓటు మెరుగైన సమాజ నిర్మాణానికి కారణమవుతుందన్నారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్‌రోజు మే 13ను సెలవుదినం ప్రకటించినట్లు తెలిపారు. ఆ రోజున తప్పనిసరిగా ఓటు వేయడంతో పాటు ఇతరులు ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రంగవళ్లుల పోటీలను నిర్వహించారు. పోటీలో ప్రతిభ చూపిన ఎం.రాజేశ్వరి, అఖిల, శృతి, నాగలక్ష్మి, పుష్పలత, కావ్య ఉమ, రజిత, ఉషారాణి, కావ్యలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సులోచనరాణి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూయ, సంక్షేమాధికారి విజేత, జిల్లా మండల సమాఖ్య, మెప్మా మహిళలు, ఐసీడీఎస్, ఐడీఓసీ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**- అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి : కలెక్టర్**

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఎంపీవోలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈలు, పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ కార్యదర్శులతో కలెక్టరేట్‌లో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వాష్‌రూంలు, రన్నింగ్ వాటర్, షామియానాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన చర్యలు, పూర్తి చేసిన పనులపై రెండురోజుల్లో నివేదికలను అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులను పూర్తిస్థాయి చేపట్టాలన్నారు. ఉపాధిహామి పని ప్రదేశాల్లో పనివేళల్లో ఎన్నికల ప్రచారాలను అనుమతించవద్దన్నారు.

జూన్5 వరకు ఎన్నికల నియామవళిని విధిగా పాటించాలన్నారు. చెరువుల్లో పూడికతీత పనులను నిర్వహిస్తున్న ప్రాంతాల్లోని రైతులు సారవంతమైన మట్టిని వారి పోలాల్లో ఉపయోగించుకోడానికి సొంత ఖర్చులతోనే తరలించుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామ కార్యదర్శి మట్టి తరలింపు వివరాలను రశీదులో నమోదు చేయాలన్నారు.

అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు పాల్పడితే కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, విద్యా శాఖ అధికారి వెంకటేశ్వరాచారి పాల్గొన్నారు.



## రిజర్వ్ ఈవీఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, మే 8, ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఆసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఇవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సాధారణ పరిశీలకులతో కలిసి నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో కొత్తగూడెం ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు కేటాయించిన ఇవిఎం యంత్రాలతో 19 కంట్రోల్ యూనిట్లు మరమ్మత్తులకు గురికావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల నుండి 32 కంట్రోల్ యూనిట్లను కేటాయించగా వాటిని సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేపట్టి కొత్తగూడెం ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు రిజర్వ్‌గా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సరిపూడి గోపి సందేశ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, ఐఎన్సి పార్టీ ప్రతినిధి నల్లమల సత్యంబాబు, బీజేపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్‌పి విద్యాసాగర్, కలెక్టరేట్ ఎన్నికల తహశీల్దార్ రాంబాబు, ఈడిఎం దుర్గా ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వలస గ్రామంలో మలేరియాపై అవగాహన

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 8 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మారుమూల అడవుల్లోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపెల్లిలో మలేరియాపై అవగాహన కల్పించారు. తొలుత గ్రామంలో మాస్ స్క్రీనింగ్ నిర్వహించారు. అనంతరం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో గొంది వెంకటేశ్వర్లు, ఎస్‌యువో లింగ్యానాయక్, పుష్పారాణి, రాంప్రసాద్, కనకదుర్గ, శైలజా, రాధ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి అభినందనలు

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 8 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హై స్కూల్ విద్యార్థిని ఉప్పుతల మానస ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ పాయింట్లు సాధించడం పట్ల ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. తొలుత విద్యార్థినిని వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, రామాచారి, పవన్‌కుమార్, నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 8 :*

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మంలోని మంత్రి నివాసంలో మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ మాజీ నాయకులు వి.ప్రభాకర్‌రావుతో సహా 40 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వూకంటి ప్రభాకర్‌రావుతోపాటు 40 మందికి నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విక్టరీ వెంకటేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 8 :*



ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్‌ను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 8 :*

మణుగూరులో ఇటీవల గుగ్గులోతు మురళీకృష్ణపై కత్తితో దాడి చేసిన వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పీకే-1 ఇంక్లైన్ సెంటర్ విఠల్‌రావునగర్‌కు చెందిన గుగ్గులోతు మురళీకృష్ణను హత్యచేయాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 5న అదే ప్రాంతానికి చెందిన కుర్రం నాగేశ్వరరావు అనే వ్యక్తి కత్తితో దాడి చేసి పొడిచాడు. ఈ హత్యయత్నంకు పాల్పడిన కుర్రం నాగేశ్వరరావును బుధవారం అరెస్టు చేసి అతడి వద్ద నుండి కత్తి స్వాధీనం చేసుకుని మణుగూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## ధాన్యం ఎగుమతులకు లారీల కొరతలేకుండా చూడాలి

*అశ్వాపురం,మే08,(ప్రభాతవార్త).*



మండలపరిధిలోని తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి సాగుచేసిన రైతుల ధాన్యం కాంటాలు పూర్తయినా లారీలు రాక,అకాల వర్షాలకు ధాన్యం బస్తాలు తడుస్తున్నాయని లారీల కొరతలేకుండా చూడాలని బుధవారం రామచంద్రాపురం రైతులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే వెంటనే భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో చరవాణిలో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో రైతులు పాయంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ

*పినపాక, మే 08, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామంలో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి దానిలోని కాపర్ వైర్‌లను చోరీ చేసిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇ.బయ్యారం గ్రామానికి చెందిన కంది అచ్చిరెడ్డి పొలంలో, గట్ల బాలకోటిరెడ్డికి చెందిన పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు దాన్ని ధ్వంసం చేసి కాపర్ వైర్‌ను చోరీ చేశారు. గమనించిన స్థానికులు విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. ఏఈ కావ్య సంఘటనా స్థలానికి పరిశీలించి అనంతరం స్థానిక ఇ.బయ్యారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

*నల్లబెల్లి, మే 8, (ప్రభాతవార్త)*

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీపతి శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ మృతురాలి కుటుంబానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 50కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు.అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

*నెల్లికుదురు, మే 8, (ప్రభాతవార్త)*

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పొరెండ్ల లక్ష్మయ్య కుమారుడు పొరెండ్ల మనోజ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,బుధవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాసం రంజిత్‌రెడ్డి,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,గంగిడి ఎల్లారెడ్డిలు జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన తలరాతలు మారేదెప్పుడు

### ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న ముసలవ్వ

*చిన్నగూడూరు,మే8,(ప్రభాతవార్త)*



గత రెండు,మూడు రోజుల క్రితం నుండి కురుస్తున్న అకాల వర్షాలకు గూడు చెదిరిపోవ దంతో ముసలవ్వ రోడ్డున పడిన దీన స్థితి చిన్న గూ డూరు మండల ంలోని జయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన సందెనబోయిన సరోజన భర్త గత ఎనిమిది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు బ్రతుకు దెరువు కోసం హైద్రాబాద్ వెళ్లగా కూతురుకి వివాహం చేయగా అనివార్య కారణాల వల్ల ఆమె భర్త కూడా చనిపోవడంతో తనకున్న ఇద్దరు కుమారులను పోషించికుంటూ జీవనం సాగిస్తుంది. దీంతో సరోజనమ్మ ఏకాగిగా మిగిలింది. కాగా ఆమెకు ఉండటానికి ఇల్లు కూడా లేదు. ఇటుక పెల్లలను పేర్చి దానిపై టార్పలిన్ ఏర్పాటు చేసుకొని జీవిస్తుంది. ఇటీవల గత రెండు,మూడు రోజుల క్రితం భారీ ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాలకు టార్పలిన్ పూర్తిగా రంధ్రాలు పడడంతో వర్షపు దార ఇంట్లో పడడంతో దిక్కు తోచని స్థితిలో గతంలో ఆమె కట్టుకున్న చిన్న బాత్‌రూంలో ఇంటికి అవసరమయ్యే నిత్యావసర సరుకులు తడవకుండా అందులో పెట్టుకొని జీవనం సాగిస్తుంది. ఇంతటి దీన స్థితిలో ఉన్న ముసలవ్వను చూసిన ప్రతి ఒక్కరు అయ్యోపాపం అనడం తప్పా సహాయం చేసేవారు లేరు. గత ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వలేదని ఇప్పుడైనా నూతన ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో తనకు ఇల్లు వస్తుందని ఆ ముసలవ్వ ఎదురు చూస్తుంది. ఇప్పటికైనా తన దీన స్థితిని చూసిన ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని ముసలవ్వ వేడుకుంటుంది.

# వేసవి దుక్కులతో అధిక ప్రయోజనాలు





కల్లూరు, మే 8, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో వేసవి దుక్కులు రైతులు గత నెల రోజులుగా దున్నుతున్నారు. మండల పరిధిలోని ఆయకట్టు 44 వేల ఎకరాలు 22 వేల మంది రైతులు పత్తి, మిర్చి, వరి, మినుము, కంది తదితర పలు రకాల పంటలు ప్రతి సంవత్సరం వ్యవసాయ బోర్లు, చెరువులు, కుంటలు, సాగర్ ఆయకట్టులలో సాగు చేస్తూ ఉంటారు. వేసవి దుక్కులు లోతు ఎక్కువగా దున్నడం వలన కలుపు, చీడపీడలు నివారించవచ్చని అధికారులు సూచిస్తున్నారు. భూమి పొరల్లో ఉండే కీటకాల గుడ్లు, పంటలకు చీడపీడలు ఆశించడానికి కారణమయ్యే శిలీంధ్రాలు నశిస్తాయి. మే, జూన్ నెలలలో కురిసే సాధారణ చిరుజల్లులు లోతుగా దుక్కులు దున్నడం వలన పడిన వాన చినుకులు నేరుగా భూమిలోనికి ఇంకి పంటలు ఏపుగా పెరుగుతాయి. పంటల అవశేషాలు భూమిలో కలిసి కుళ్ళిపోయి సేంద్రీయ ఎరువుగా మారి పంటలకు బలంగా మారి భూమి సారవంతంగా ఉంటుంది. కల్లూరు మండలపరిధిలోని 31 గ్రామ పంచాయితీలలో వరి, పత్తి, మిర్చి, కూరగాయలు ప్రధానంగా పండిస్తారు. వేసవి దుక్కులతో నేల చల్లబడిన తరువాత విత్తనాలు తితితే ఆశించిన ఫలితాలు వస్తాయని అధికారులు సూచిస్తున్నారు. మండలంలో చిన్న కోరుకొండి, వెన్నవల్లి, పెద్దకోరుకొండి, చెన్నూరు, పోచవరం, ముచ్చవరం, బత్తులపల్లి, పేరువంచ, చంద్రుపట్ల, రఘునాథగూడెం తదితర గ్రామాల రైతులు ఇప్పటికే దున్ని ఖరీఫ్‌కు వేసవి దుక్కులు సిద్ధం చేస్తున్నారు. గత నెల రోజులుగా దుక్కులతో పాటు చెరువులలో సారవంతమైన నల్లమట్టి, సేంద్రీయ ఎరువుల తోలకాలను ట్రాక్టర్లతో తోలుకుంటున్నారు. వేసవి దుక్కులతో ఖరీఫ్ పంటలకు ఆశించిన ఫలితాలు వస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు



తల్లాడ, మే 8, ప్రభాతవార్త

వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్ సూచించారు. విద్యుత్‌శాఖ భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం తల్లాడ సబ్ డివిజన్ ఆఫీస్ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ళలో బట్టలు ఆరవేసేందుకు జిఐ వైర్‌ను వాడి, వాటిపై తడి బట్టలను వేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలా కాకుండా ప్లాస్టిక్ తాడును వాడాలని సూచించారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరిగినా మీ దగ్గరలో ఉన్నటువంటి విద్యుత్ ఆఫీస్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రైతులు, వినియోగదారులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సొంతంగా ఎటువంటి మరమ్మత్తులు చేయరాదన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. ప్రతి లైన్‌మెన్ తప్పనిసరిగా ఇండక్షన్ టెస్టర్లు, ఎర్త్ రాడ్లు, హెల్మెట్లను విధుల్లో విధిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది అందరికీ ఇండక్షన్ టెస్టర్, హెల్మెట్, ఎర్త్ రాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో విద్యుత్ ప్రమాదరహిత సబ్‌డివిజన్‌గా కావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ హీరా లాల్, తల్లాడ ఏడి ఈ ఖాదర్‌బాబు, తల్లాడ ఏఈఈ రాజేష్, పెనుబల్లి ఏడిఈ యాదగిరి, పెనుబల్లి, తల్లాడ సబ్ డివిజన్ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రవాణా పోస్టర్ ఆవిష్కరణ



తల్లాడ, మే 8, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ యం. చంద్రమౌళి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాల్సిన కనీస సదుపాయాలపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి రూ. 2 వేల చొప్పున మొత్తం 57 పోలింగ్ కేంద్రాలకు రూ. 1,14,000/-లను కార్యదర్శులకు అందజేశారు. వికలాంగులకు, వయో వృద్ధులకు ఉచిత రవాణా సౌకర్యం నిమిత్తం ఆటోలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఉచిత రవాణా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండపల్లి శ్రీదేవి, వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్, ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, ఏపిఓ సిహెచ్. కోటయ్య, ఏపిఎం, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్‌లైన్, డీసీపీయూ సేవలపై పట్టణ వాసులకు అవగాహన



భూపాలపల్లి రూరల్, మే 8, ప్రభాతవార్త

జిల్లాలో బాలల హక్కుల రక్షణ, పరిరక్షణ కొరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ కళావతి జిల్లా కేంద్రంలోని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు చేయడం, బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడడం, అక్రమ దత్తతలు, బాలలను హింసించడం వల్ల ఎదురయ్యే చట్ట పరమైన శిక్షల గురించి వివరించారు. బాలల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టి వారిలో వస్తున్న మార్పులను గమనించాలని, బాలలు చెడు మార్గం వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాలల సమస్యలను చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి తెలిపాలని, సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కళావతి తెలిపారు.

## హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 96 శాతం పూర్తి



కల్లూరు, మే 8, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని హోం వోటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 96 శాతం పూర్తైనట్లు కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల పరిధిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఓటింగ్ సరళి ఇంటింటికి వెళ్ళి 40 శాతంకు పైగా ఉన్న దివ్యాంగులు ఓట్లు పోలింగ్ 96 శాతం పూర్తి చేయడం జరిగిందని, అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కూడా 80 శాతం పైగా పూర్తైనట్లు ఆర్డిఓ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న పోలింగ్‌ను పూర్తి స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రశాంతంగా ఓటింగ్‌ను పూర్తి చేసినట్లు ఆర్డిఓ తెలిపారు. సహకరించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



కల్లూరు, మే 8, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ఏర్పాటుపై ఎంపిడిఓ ఆధ్వర్యంలో పలు శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అధికారులకు, సిబ్బందికి భోజనాల ఏర్పాటు సౌకర్యం, విద్యుత్, కుర్చీలు, టేబుళ్ళు, మంచినీరు, ప్రథమ చికిత్స లాంటి సౌకర్యాల ఏర్పాటు కొరకు ఐసిడిఎస్, ఐకెపి, పంచాయితీ రాజ్, వైద్య, ఆరోగ్య శాఖ, ఉపాధి హామీ, జల వనరుల శాఖ, రోడ్లు భవనాల శాఖ రెవెన్యూ తదితర శాఖ అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ రోజున అధికారులకు, సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణకుమారి, ఈజీఎస్ ఏపిఓ హేమమాలిని, వైద్యాధికారులు నవ్యకాంత్, తబస్సుం, ఐకెపి ఏపిఎం వెంకట రామారావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు



సత్తుపల్లి, మే 08,ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్‌హాలులో సత్తుపల్లి విద్యుత్ డిఈ ఎల్. రాములు, ఏడిఈ ప్రసాద్ బాబుల ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ భద్రతా వారోత్సవాలో భాగంగా విద్యుత్‌శాఖ కార్మికులు వారి యొక్క విధి నిర్వహణలో అజాగ్రత్తగా ఉండకూడదని, భద్రతో కూడిన నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కోరారు.ప్రతి కార్మికుడు విధులు నిర్వహించే క్రమంలో కుటుంబం గురించి ఆలోచించాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని వివరించారు. వినియోగదారులు కూడా విద్యుత్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకునేలా మరియు నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని డిఈ, రాములు, ఏడిఈ ప్రసాద్‌బాబులు సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వాడి ఆర్థికంగా ప్రజలను బలపడాలని, " నేటి విద్యుత్ ఆదా, రేపటి విద్యుత్ మిగులు అని", విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం... భద్రతా సూచనలు పాటిద్దాం ... విద్యుత్ చాలా విలువైనది ...విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకుందాం అంటూ తదితర నినాదాలతో కూడిన భద్రతా వారోత్సవాల వాల్ పోస్టర్లను డీఇ, ఏడిఈల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. విద్యుత్ రక్షణా పరికరాలు ఓ అండ్ ఎం సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈలు శరత్, శరత్‌బాబు, సుజాత, అనీల్ కుమార్, అంకారావు మరియు సిబ్బంది, ఓఎస్ఎం సిబ్బంది, ఫోర్‌మెన్, ఓ అండ్ ఎం సిబ్బంది, సీనియర్ లైన్స్ పెక్టర్లు, ఎల్ఐ, ఎల్ఎం, జేఎల్ఎంలు పాల్గొన్నారు.

# బీసీలను విస్మరిస్తే భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెబుతాం

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్

*సత్తుపల్లి, మే 08, ప్రభాతవార్త:* సమాజంలో బీసీ కులాలకు చెందిన జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ గతంలో ఏలిన పాలకులంతా మమ్ముల్ని చిన్న చూపు చూస్తూ పట్టించుకోవడం లేదని, భవిష్యత్‌లో మా బీసీల యొక్క తడాకా చూపిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. కృష్ణమాచారిలు అన్నారు. గత 10 సంవత్సరాలుగా అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ కులాలకు చెందిన వారికి

చేసేంది ఏమీ లేదని, భవిష్యత్‌లో కూడా వారు చేస్తారనే ఆశలు కూడా లేవని, అందుకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు రేపే



జరగబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా మా ప్రతాపం చూపిస్తామని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీసీ సంఘ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీలను, దళితులను, గిరిజనులను, ఉద్యోగులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడంవల్లే కేసీఆర్ కోటను బద్దలు కొట్టి రాష్ట్రంలో ప్రజలు సంక్షేమ పాలనను అందించే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని శ్రీనివాస్, కృష్ణమాచారిలు అన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులాల వారిగా జనగణ చేస్తుందని, ఆ విధంగా చేయడం వల్ల భవిష్యత్‌లో చట్ట సభల్లో బీసీలకు వచ్చే అవకాశం పెరుగుతుందని బీసీ జనాభా ఎంత ఉందో దేశంలో కూడా ఓ స్పష్టత వస్తుందని తద్వారా చట్ట సభల్లో రిజర్వేషన్లు వచ్చి బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీల సంక్షేమం కోరే కాంగ్రెస్‌పార్టీకి బీసీ సంఘం మద్దతు ఇస్తుందని ఈ సందర్భంగా శ్రీనివాస్, కృష్ణమాచారులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీ సి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసెడింట్ ఎల్. పుల్లారావు, నియోజకవర్గ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, సతుపల్లి రజక సంఘం టౌన్ అధ్యక్షుడు ఇరువాడ నాగభూషణం, ఆ సంఘం నాయకులు రంగారావు, టోపి శ్రీను, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, కిషాన్ సెల్ కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆనంద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## బిఆర్ఎస్‌కు గంట బైబై

*కాళేశ్వరం, మే 8, ప్రభాతవార్త* కాళేశ్వరం గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో పని చేస్తూ పార్టీకి ఎన్నో సేవలు అందించామని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గంట రాంనారాయణ గౌడ్ పత్రిక సమావేశంలో తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వల్ల బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆమోదించాలని కోరారు. కార్యకర్తలు స్నేహితులతో కలిసి చర్చించిన తరువాతే నిర్ణయం తీసుకున్నానని వారు తెలిపారు.

# ఏజెన్సీలో శ్రీనృసింహాసేవావాహిని బృహత్కర సేవలు

**-మన్యం ప్రజల మన్ననలు వీరి సొంతం**
**-ఆపద అనగానే స్పందించే అర్చకుడు కృష్ణచైతన్యస్వామి**
**-నేడు ఏడవ వసంతంలోకి అడుగుపెడుతున్న శ్రీనృసింహాసేవా వాహిని**



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :* ఏజెన్సీ వ్యాప్తంగా శ్రీనృసింహా సేవా వాహిని చేస్తున్న సేవలను అన్ని ఇన్ని కావు ... ఆపద అని



తెలియగానే ఆదుకునే అర్చకుడిగా .. ఎన్నో కుగ్రామాలను దత్తత తీసుకుని అన్ని విధాల అండగా ఉండడం ... దళితుడిని పూజారి చేసి తన భుజాలపై ఎత్తుకుని ఆలయ ప్రవేశం చేపించడం ... కరోనా కష్టకాలంలో వందల కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం .. కరోనా బాధితులకు ఆశ్రయం కల్పించడం ... గోదావరి వరదల సమయంలో మనుషుల వద్ద నుంచి మూగ జీవాలకు సైతం ఆహారం అందించడం ... తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయించండి వంటి అనే సేవా



కార్యక్రమాలను నిర్వహించిన ఏజెన్సీ వాసుల మన్నలు పొందే సేవా తత్పురుడు నృసింహా సేవా వాహిని స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు డా.కృష్ణచైతన్య. వివరాలలోకి వెళితే ...

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అతీ సమీపంలో అంబాసత్రం దారిలో గల కల్పవృక్ష నారసింహాసాలగ్రామ ఆశ్రమం నిర్వహాకుడు, అహోబిలమఠం ప్రధానార్చకుడు డా.కృష్ణచైతన్య ఎంతోమందికి ఆదర్శం. ఈయన స్థాపించిన శ్రీసింహాసేవా వాహిని అనే స్వచ్ఛంద సేవా సంస్థ వీరి భక్తబృందం ద్వారా అంచెలంచెలుగా ఎదుగుతూ మూడు రాష్ట్రాలకు విస్తరించిందంటే అతిశయోక్తి కలుగకమానదు. సమాజ సేవే పరమావధిగా శ్రీనృసింహా సేవా వాహిని అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఆరు వసంతాలు నిండి నేడు ఏడవ వసంతంలోకి అడుగుపెడుతుందోంది.

**-సంస్థ ఏర్పడిన నాటి నుంచి .. నేటి వరకు చేసిన**



### సేవలు అమోఘం

డా.కృష్ణచైతన్య స్వామి ప్రధానార్చకుడిగా వ్యవహరించే అహోబిలమఠంకు ప్రతి రోజు ఆలయానికి వచ్చే ఒక భక్తుడు అనారోగ్యం భారిన పడ్డాడు. అత్యవసరంగా ఓ విలువైన ఇంజక్షన్ వేస్తే తప్ప మనిషి దక్కడని వైద్యులు తెలపడంతో దిక్కుతోచని స్థితిలో వ్యాధిగ్రస్తుని కుటుంబసభ్యులు బోరున విలపిస్తూ నారసింహాస్వామి దేవస్థానం అయిన అహోబిలమఠంకు చేరుకుని స్వామిని మొక్కుతుండగా విషయం తెలుసుకున్న ప్రధానార్చకుడు కృష్ణచైతన్యస్వామి కొద్దిమంది భక్తుల సహకారంతో ఆ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం చేశారు. ఇలా తన భక్తులందరిని కలుపుకుని ఆపదలో ఉన్న వారిని అండగా నిలవాలనే సంకల్పంతో ఏర్పడిందే నృసింహా సేవా వాహిని అనే స్వచ్ఛంద సేవా సంస్థ. ఈ సంస్థ ఆధ్వర్యంలో అనేక పురాతన ఆలయాలకు ధూప, దీప నైవేద్యాలు నోచుకోక మూసివేస్తున్న సందర్భంలో అనేక ఆలయానికి తెరిపించి వాటికి ధూపదీప నైవేద్య సామాన్లను అందించి శిథిలావస్థలో ఉన్న అనేక ఆలయాలను పునఃరుద్ధరించారు. అందరూ సమానమే అని కులగోడల్ని కూలద్రోయాలని, లోకంలో అందరూ సమానమేనని చాటి చెప్పడానికి రామానుజ వారసునిగా మన్యంలోని హరిజన, గిరిజన గ్రామాల్లో భిక్షాటన చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారు ఈ చైతన్యస్వామి. వర్ణ వ్యవస్థ తొలగాలని, అందరూ సమానమేనని లోకానికి చాటి చెప్పడానికై దళిత పూజారిని భుజాలపై ఎత్తుకుని ఆలయ ప్రవేశం చేపించి ఔరా అనిపించారు. ఈ గురుపుంగవుడు దళితున్ని భుజాలపై ఎత్తుకుని రంగనాథ ఆలయ ప్రవేశం చేపించారు. 2019వ సంవత్సరంలో వచ్చిన కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ఉలిక్కిపడేలా చేసింది. అనేకమంది చేయడానికి పని లేక, తినడానికి అన్నం



లేక ఎన్నో హరిజన, గిరిజన పల్లెలు ఆకలికి అల్లాడుతున్నారని ప్రతి రోజు అన్నం పెట్టి ఈ సంస్థ ఆదుకుంది. చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామంలోని నిరుపేద రెండు గిరిజన కుటుంబాలకు చెందిన పూరిళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయని తెలిసినవెంటనే వారిని నెలకు సరిపడా నిత్యావసరాలు, సరుకులు ఇచ్చి రేకుల ఇంటిని నిర్మాణం చేపించి ఇచ్చి మానవత్వాన్ని చాటుకుంది నృసింహా సేవా వాహిని. గోదావరి వరదల సమయంలోను అనేకమంది నిరాశ్రయులకు అన్నప్రసాదాన్ని అందించారు. అదేవిధంగా సుదూర ప్రాంతాలను నుంచి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి వస్తున్న అనేకమంది భక్తులకు ఆహారం కొరకు ఇబ్బంది పడుతన్నారని, భద్రాచలంలో నిత్యాన్నదాన ప్రసాద నిలయాన్ని నెలకొల్పారు. గోవు యొక్క గొప్పతనాన్ని లోకానికి చాటి, గోవుని సంరక్షించుకోవాలనే ధృడ సంకల్పంతో అంగరంగవైభవంగా భారీ గోశాలను నిర్మాణం చేశారు. వేసవికాలంలో మన్యంలో గోరక్షణ కొరకు నీటి తొట్టెలను కట్టించారు. 2022వ సంవత్సరంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో 1008 మంది రైతులతో 108 గ్రామాలలో ఒకేసారి ఏరువాక పౌర్ణమి వేడుకలను జరిపినందుకు గాను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, విశ్వగురు వరల్డ్ రికార్డులను సైతం ఈ సంస్థ అందుకుంది. మన్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ఈ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేసి వందల మందితో రక్తదానం చేసిన ఘనత ఈ సేవా సంస్థ సొంతం. ఇటువంటి బృహత్కర సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఈ సేవా సమితి పది మందితో ప్రారంభమై వేలమందిని భాగస్వాములను నేడు ఈ సేవా సంస్థ ఏడవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా పలువురు ప్రముఖులు, భక్తులు తన్మయానందం చెందుతున్నారు. నృసింహా



సేవా వాహిని స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున డా.కృష్ణచైతన్య స్వామి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నారు.

# అధికారులారా... మేల్కోనండి

**- ప్రాణనష్టం జరగకముందే మరమ్మతులు చేపట్టండి- నియోజకవర్గంలో ప్రమాదకరంగా మారిన బ్రిడ్జిలు**

## పట్టుతప్పితే వైకుంఠానికే...

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*

మధిర నియోజకవర్గ పరిధిలోని పలు బ్రిడ్జిలు ప్రమాదకరంగా మారాయి. ప్రాణనష్టం జరగకముందే అధికారులు మేల్కొని బ్రిడ్జిలకు మరమ్మతులు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. మధిర నియోజకవర్గంలో దశాబ్దాల కిందట నిర్మించిన బ్రిడ్జిలకు అధికారులు నేటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో కొన్ని బ్రిడ్జిలపై గుంతలు ఏర్పడగా మరికొన్ని బ్రిడ్జిలపై వాహనాలు ఢీకొని రక్షణ గోడలు దెబ్బతిన్నాయి.





ఈ బ్రిడ్జిలపై వాహనదారులు రాకపోకలు సాగించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఈబ్రిడిలకు రెండువైపులా ఉన్న రక్షణ గోడలు సైతం పలు వాహనాలు ఢీకొని విరిగిపోయాయి. గతంలో ఈ బ్రిడ్జిలపై ఉన్న గుంతల్లో పడి పలువురు మృత్యువాత పడగా మరికొంతమంది క్షతగాత్రులయ్యారు. మధిర పట్టణానికి కూతవేటు దూరంలోని వైరా నదిపై ఉన్న రాయపట్నం బ్రిడ్జి, ఎర్రుపాలెం మండలం మీనవోలు సమీపంలోని కట్టలేరుపై ఉన్న బ్రిడ్జిలపై పలువురు వాహనాలు ఢీకొని రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. బోనకల్ మండలం కలకోట వద్ద వైరా నదిపై నిర్మించిన ఆర్అండ్బి బ్రిడ్జితోపాటు మధిర మండలం దెందుకూరు వద్ద నిర్మించిన ఆర్ఓబీ బ్రిడిలు శిథిలస్థితికి చేరుకున్నాయి. అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన ఈబ్రిడ్జిలకు ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో బ్రిడ్జిలపై శ్లాబ్‌లు లేచిపోయి ఇనుపచువ్వలు బయటపడ్డాయి. రాత్రి వేళల్లో ప్రయాణం చేస్తున్న ద్విచక్రవాహనదారులు బ్రిడ్జిపై లేచిన ఇనుప చువ్వలు తగిలి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఈ బ్రిడ్జిలకు మరమ్మతులు చేపట్టాలని అనేకసార్లు ఆర్అండ్బీ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థలు మధిర ఆర్ఓబీకి, రాయపట్నం బ్రిడ్జికి మరమ్మతులు చేయించారు. మధిర మండలంలోని దెందుకూరు ఆర్ఓబీ బ్రిడ్జిపై కూడా భారీ స్థాయిలో



గుంతలేర్పడ్డాయి. ప్రజలు నడిచేందుకు ఏర్పాటుచేసిన ఫ్లాట్‌ఫామ్ సైతం కుంగిపోయింది. అంతేకాకుండా బ్రిడ్జికి రెండువైపులా ఉన్న రక్షణ గోడలు సైతం దెబ్బతిన్నాయి. ఈ బ్రిడ్జిపై ఉన్న గుంతల వల్ల ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృత్యువాతపడ్డాడు. మధిర మండలం దెందుకూరుతోపాటు, బోనకల్ ఆర్ఓబీలపై ప్రయాణించే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే 30అడుగుల లోతులో ఉన్న రైలుపట్టాలపై పడి మృత్యువాతపడే ప్రమాదముందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

### పట్టు తప్పితే వైకుంఠానికే...

ఎర్రుపాలెం మండలం మీనవోలు బ్రిడ్జికి రెండువైపులా నిర్మించిన రక్షణ గోడలు పలు వాహనాలు ఢీకొని దెబ్బతిన్నాయి. ద్విచక్రవాహనదారులు పట్టు తప్పితే 33అడుగుల లోతులో ఉన్న నదిలో పడిపోవడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే బోనకల్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జిపై ఉన్న స్లాబ్‌లు లేచిపోయి ఇనుప చువ్వలు బయటపడటంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయంతో



ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. ఈ బ్రిడ్జిపై నిత్యం ఏపీలోని జగ్గయ్యపేటలోని పరిశ్రమల నుంచి ఇతర ప్రాంతాలకు సిమెంట్ లారీలు, యాష్ ట్యాంకర్లు భారీ స్థాయిలో రాకపోకలు సాగిస్తున్నాయి. అంతేకాకుండా బోనకల్ నుంచి ఏపీతోపాటు పలు రాష్ట్రాలకు వెళ్లేందుకు ఈబ్రిడ్జి వారధిగా ఉంది. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ బ్రిడ్జిపై స్లాబ్‌లు లేచిపోయి ఇనుప చువ్వలు బయటపడినా పట్టించుకొనే వారే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిల దుస్థితిపై చొరవ చూపించి మరమ్మతులు చేపట్టాలని మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

*ఎర్రుపాలెం, మే 8, ప్రభాతవార్త:*



ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఎర్రుపాలెంలో నిర్వహించే రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధ వారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రుపాలెం రింగ్‌సెంటర్‌లో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ర్యాలీ, కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చెట్లను తొలగించిన పంచాయితీ సిబ్బంది

*మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త*

మహాముత్తారం గ్రామపంచాయితీ పరిధిలో మంగళవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలకు పడిపోయిన పెద్దచెట్లను ప్రైవేట్ లేబర్ మరియు గ్రామపంచాయితీ సిబ్బంది తో పంచాయితీ కార్యదర్శి వేణు ఆధ్వర్యంలో తొలగింపజేపించారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి

*చిట్యాల, మే 8, ప్రభాతవార్త*



విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి చెందిన ఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలీలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆరెపల్లి నర్సయ్య దుక్కిటేద్దు బుధవారం ఉదయం మేతకు వెళ్లింది. మంగళవారం రాత్రి గాలి వానతో కురిసిన వర్షానికి గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద 11 కెవి విద్యుత్ వైర్లు తెగిపడడంతో అటుగా వెళ్ళిన దుక్కిటేద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. ఎద్దు విలువ రూ. 70 వేలు ఉంటుందని తనకు తనకు నష్టపరిహారాన్ని చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ఆరేపల్లి నరసయ్య విలపిస్తూ విలపిస్తూ వేడుకున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సీవిజిల్ యాప్‌పై అవగాహన



*మధిరరూరల్, మే 8, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో బుధవారం హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగం-సీవిజిల్ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండేషన్ జాతీయ, రాష్ట్ర పౌండేషన్ కోఆర్డినేటర్లు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటుహక్కు అనేది మన హక్కు అని ఓటు ఉపయోగించుకునే విధానం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. మద్యం, డబ్బు తదితర ప్రలోభాలకు లొంగకుండా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే 1950, సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

## విద్యుత్ లైన్లకు మరమ్మతులు



*మధిరూరల్, మే 8, ప్రభాతవార్త:*

మధిర మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం రాత్రి గాలి వానకు దెబ్బతిన్న విద్యుత్ లైన్లకు బుధవారం అధికారులు మరమ్మతులు నిర్వహించారు. గాలివాన బీభత్సానికి విద్యుత్ లైన్లు తెగిపడి గ్రామంలో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. దీంతో స్పందించిన విద్యుత్ అధికారులు లైన్లకు మరమ్మతులు చేసి కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్య, లైన్‌మెన్ వాసు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో స్టేట్ ర్యాంకు సాధించిన శశాంక్‌కు సన్మానం



*మధిరరూరల్, మే 8, ప్రభాతవార్త:*

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఓ పత్రికా విలేకరి కుమారుడు పాగి బాలస్వామి కుమారుడు శశాంక్ 467మార్కులతో స్టేట్ మూడోర్యాంకు, పాగి అనూష పదిలో 9.7మార్కులు సాధించింది. బుధవారం రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థి శశాంక్, తండ్రి బాలస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ వ్యవస్థాపకుడు బాబ్లా పాల్గొన్నారు.

# సిహెచ్‌సిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**-సూపరింట్‌డెంట్ విజయ్ కుమార్**

*అశ్వారావుపేట రూరల్, మే 8 (ప్రభాతవార్త):*



అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ట్లు సూపరింటెండెంట్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిహెచ్‌సిలో ఎంఎస్ ఆర్థో ఎముకలు, కీళ ్ల డాక్టర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత గిరిజనులకు సంబంధించి వైద్య సదుపాయాలు ఇక్కడ లేక పోవడంతో డిసిహెచ్ఎస్ రవిబాబుతో మాట్లాడి ఇక్కడకు ఆర్థో డాక్టర్‌ను రప్పించి ఈ ప్రాంత ప్రజలకు ఎముకలకు సంబంధించిన వైద్యాన్ని చేపిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎంఎస్ ఆర్థో డాక్టర్ కె వినయ్ కుమార్ ఇక్కడ అందుబాటులో ఉంటారని దీంతో సిమెంట్ పట్టీలు వేపించుకునేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్ళ నవసరం లేదన్నారు. ఇక్కడే స్థానికంగా ఈ సిమెంట్ పట్టీల సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సదుపాయం కల్పించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు, డిసిహెచ్ఎస్ రవిబాబుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పనులు పూర్తికావస్తున్నా అందని బిల్లులు

**-అడ్వాన్స్‌లు ఇచ్చామంటున్న అధికారులు**

**-లబోదిబోమంటున్న గుత్తేదారులు**

**-అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లుల చెల్లింపుల్లో జాప్యం**

**-రూ. 79.17 లక్షల నిధుల కూటాయింపు**



*చిట్యాల, మే 8, ప్రభాతవార్త*

దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడం లేదనే చందంగా మారింది. అభివృద్ధి పేరట అమ్మ ఆదర్శ పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమైనా చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడం విమర్శలకు తావిస్తుంది. మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షించి, బిల్లులు చెల్లింపులు చేపట్టాల్సి ఉంటుంది. పనులను పర్యవేక్షించాల్సి న అధికారులు బిల్లులు చేయకపోవడం వల్ల తమకు తీవ్ర నష్టం తో పాటు, తెచ్చిన కాడ వడ్డీలు తడిసి మోపెడు అవుతున్నాయని గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక నిధులు కేటాయించింది. మండలానికి రూ. 79.17 లక్షల నిధులను మంజూరు చేసింది. గిద్ద ముత్తారం యుపిఎస్ కు రూ. 4.36 లక్షల నిధులు, ఎంపీపీ ఎస్ వెంచరామికి రూ. 2.30, ఎంపీపీ ఎస్ ఒంటిపతాండకు రూ. 3.70, ఎంపీపీ ఎస్ చైన్‌పాకకు రూ. 1.90, పిఎస్ అందుకు తాండకు రూ. 2.46, ఎంపీపీ ఎస్ నవాబుపేట హరిజనవాడ పాఠశాలకు రూ. 4.50, యుపిఎస్ చింతకుంట రామయ్యపల్లికి రూ. 3.80, ఎంపీపీ ఎస్ నవాబుపేటకు రూ. 2.95, ఎంపీపీ ఎస్ కైలాపూర్ కు రూ. 2.30, ఎంపీపీ ఎస్ కొత్తపల్లి కి రూ. 2.60, ఎంపీపీ ఎస్ వాసిగడ్డ తండా కు 5.75, ఎంపీపీ ఎస్ లక్ష్మీపురం తండ కు రూ. 5.00, ఎంపీపీ ఎస్ కొత్తపేట కు రూ. 4.00, ఎంపీపీ ఎస్ ఒడితలకు రూ. 4.70, ఎంపీపీఎస్ గాంధీ నగర్ కు రూ. 3.25, ఎంపీపీ ఎస్ భీష్మనగర్ కు రూ. 2.60, ఎంపీపీ ఎస్ బాపు సింగ్‌పల్లికి రూ. 3.40, ఎంపీపీ ఎస్ తిరుమలాపూర్ కు రూ. 4.15, ఎంపీపీ ఎస్ వెంకట్రావుపల్లి (సి) కి రూ. 3.10, ఎంపీపీ ఏలేటి రామయ్యపల్లికి రూ. 2.40, ఎంపీపీఎస్ ముచ్చినపర్తికి రూ. 4.50, ఎంపీపీఎస్ దూతుపల్లికి రూ. 2.40 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి, పను లు ప్రారంభించాల్సిందిగా గత నెల ఆదేశాలు జారీచేసింది. మంజూరైన నిధులను పనుల పురోగతిని బట్టి పంచాయితీరాజ్ ఏఈ చేసిన ఎంబిల ఆధారంగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివో అధ్యక్షురాలు నిధులను డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే పనుల పురోగతిని అధికారులు నిధులను డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే పనుల పురోగతిని అధికారులు అంచనా వేయకుండా, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేస్తూ గుత్తేదారులను ఇబ్బందులకు గురి చేస్తేన్నారని మహాటంగా చెబుతున్నారు. అయితే పనుల కోసం ప్రభుత్వం అడ్వాన్సులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇందుకు భిన్నంగా మండల స్థాయి అధికారులు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. పర్సేంటీజీల సాకుతో పనుల్లో పురోగతి ఉన్న సకాలంలో బిల్లులు చెల్లించడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు బిల్లులు చెల్లించాలని గుత్తేదారులు వేడుకుంటున్నారు.

## గని కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కెటికె ఓసీపీ 03 కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రాజెక్టు మేనేజర్ భానుప్రసాద్‌ను కోరారు. బుధవారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ భానుప్రసాద్‌ను కలిసి గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించగా పరిష్కరించుటకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పసునూటి రాజేందర్, సిహెచ్ సదయ్య, నాయకులు అలీం, శంకర్, నరెడ్ల సంపత్, చీర్ల రాజేష్, హరిక్రిష్ణ, సంగం శ్రీనివాస్, రాంరెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ బోల్తా పడి కూలీలకు గాయాలు

*పర్వతగిరి, మే 8, ప్రభాతవార్త*

బట్టుతండ ఉపాధి హామీ పనులకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడడంతో హసావాత్ లలిత, హసావాత్ ఇకమ్మలకు తీవ్ర గాయాలు అయ్యాయి. హసావాత్ కమిలి, బద్రి ,శాంత, నీలమ్మ, విజయ,బుజ్జిలకు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు.స్వల్ప గాయాలైన పలువురిని చికిత్స చేసి ఇంటికి పంపించగా మరికొందరు ఎంజీఎంలోనే చికిత్స పొందుతున్నారు.వారిని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించారు.



# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఉపాధి పనులను సందర్శించి ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, మే 8 (ప్రభాతవార్త):*

మండలంలోని రెడ్యాలపాడు, మంగాపురం గ్రామాలలో జరుగుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం సందర్శించారు. ఈ క్రమంలో కూలీలతో ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ 100రోజుల పని వివరాలు, కూలీలకు అందుతున్న సౌకర్యాలు, ఇతర అంశాలకు సంబంధించిన వివరాలను ఇజిఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## ఆంధ్రాలో కలిపిన 5 మండలాలు తిరిగి తెలంగాణలో కలపాలి

**మంత్రి తుమ్మలకు వినతి చేసుకున్న గుండాల వాసులు**



*దమ్మపేట, మే 8 (ప్రభాతవార్త):*

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రాలో కలపబడిన ఐదు మండలాలను తిరిగి తెలంగాణలో కలపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గుండాలకు చెందిన షెడ్యూల్ కులాల పోరాట నాయకుడు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గిరిజనులు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని మంత్రి స్వగ్రామమైన గండుగులపల్లిలో తుమ్మలను కలుసుకున్న వారు విలీన మండలాలను తిరిగి తెలంగాణలో కలిపే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన తుమ్మల ఎన్నికల తరువాత ప్రభుత్వంతో ఈ విషయంపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండాల వాసులతో పాటు మండల నాయకులు అచ్యుతరావు, కెవి సత్యనారాయణ, నాగ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య యత్నం

*కాళేశ్వరం, మే 8, ప్రభాతవార్త*

కాళేశ్వరం గోదావరి వద్ద మహారాష్ట్ర శిరోంచ తాలుక పోచంపల్లికి చెందిన రామక్క అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగ స్థానికులు గమనించి కాళేశ్వరం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్సై భవాని సేన్ వారి సిబ్బంది తో వెళ్ళి అపస్మారక స్థితిలో ఉన్న మహిళను 108 వాహనం లో మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.